వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com


# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 312 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మే 2025 | వెల : రూ 10/-




## ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

- తాత్కాలికంగా నిలిచిపోయిన మావోల ఏరివేత
- కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి
- సరిహద్దులో వెళ్లేందుకు ఆదేశాలు

**ములుగు,**
ఆపరేషన్ కగార్‌పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడింది. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు కేంద్రం తాత్కాలిక బ్రేక్ వేసింది. భారత్ – పాకిస్థాన్ వార్ -మిగతా 3 లో



27న కేరళను తాకనున్న

## రుతుపవనాలు

ఈ యేడాది ముందుగానే రుతు పవనాలు: ఐఎండి

**న్యూఢిల్లీ,**
నైరుతి రుతుపవనాలు ఈసారి మే 27న కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఐఎండీ శనివారం తెలిపింది. నైరుతి రుతుపవనాలు ప్రవేశించాక జులై 8 నాటికి భారత్ వ్యాప్తంగా విస్తరిస్తాయి. సాధారణంగా ప్రతి ఏడాది జూన్ 1 లేదా ఆ తర్వాత రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తాయి. దీంతో వర్షాకాలం ప్రారంభమైందని భావిస్తాం. అయితే 2009లో నైరుతి రుతుపవనాలు మే 23నే ప్రవేశించాయి. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు అంచనాల కంటే చాలా -మిగతా 3 లో





# ఉగ్రదాడి ఇక యుద్ధ చర్యే

అందుకు దీటుగా బదులిచ్చేందుకు సిద్ధం

- పాక్‌ను హెచ్చరించిన భారత ప్రభుత్వం
- పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధానికి ఆమోదం
- ప్రధాని సమక్షంలో త్రివిధ దళాల సమావేశంలో నిర్ణయం
- గత రెండు రోజుల పరిణామాలపై సుదీర్ఘంగా చర్చ
- ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసిన ఆర్మీ
- సంధి ప్రేలాపనలను నమ్మొద్దంటున్న నిపుణులు

**న్యూఢిల్లీ,**
పాకిస్తాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ రెచ్చిపోతే అంతకు మించి ప్రతిదాడితో విరుచుకుపడాలని నిర్ణయించింది. -మిగతా 3 లో



## రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు

**హైదరాబాద్**
రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మూడు రోజుల పాటు- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే రెండు లేదా మూడు డిగ్రీలు తక్కువ ఉండే అవకాశం ఉందని వెల్లడించింది. పలు జిల్లాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో పాటు- గంటకు 30 కి.మీ. నుంచి 40 కి.మీ.ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని సూచించింది. రానున్న రెండు రోజులు కూడా గంటకు 40 కి.మీ. నుంచి 50 కి.మీ.ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని హెచ్చరించింది.



## పాక్ అరాచకాలకు గట్టిగా సమాధానం చెబుతున్న మోడీ

- రక్షణ దళాలకు స్థైర్యం కలిగించాలని అమ్మవారికి మొక్కులు
- బషీర్ బాగ్ కనకదుర్గమ్మ ఆలయంలో కిషన్ రెడ్డి పూజలు


**హైదరాబాద్,**
పాకిస్తాన్ చేసిన అరాచకాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టిగా సమాధానం చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పిందని అన్నారు. భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టు-బెట్టారని చెప్పారు. -మిగతా 3 లో

## అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

- జయజయహే రాష్ట్ర గీతాలాపనతో ప్రారంభం
- 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన
- ప్రారంభ వేడుకలకు దూరంగా ఉన్న సిఎం రేవంత్

**హైదరాబాద్,**
నగరంలో 72వ మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం గచ్చిబౌలి స్టేడియం వేదికగా పోటీలను ప్రారంభించారు. 110కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు. -మిగతా 3 లో





## భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర

- అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?
- ఇస్లాం పేరుతో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్
- పహల్గామ్ దాడికి భారత్ ధీటైన జవాబిస్తోంది
- ఉర్దూ జర్నలిస్టుల కార్యక్రమంలో ఓవైసీ హెచ్చరిక

**న్యూఢిల్లీ,**
పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇస్లాం పేరుతో -మిగతా3 లో




# యుద్ధానికి బ్రేక్

## కాల్పుల విరమణకు అమెరికాతో మధ్యవర్తిత్వం

- దెబ్బకు దిమ్మతిరిగిన పాక్
- నడ్డివిరిగి నిలబడలేని దుస్థితి
- ఉగ్రదాడిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని భారత్ హెచ్చరిక
- భారత్ హెచ్చరికలతో బెంబేలెత్తిన పాక్ పాలకులు
- భారత్ దెబ్బకు పాక్ ఎయిర్ బేస్‌లన్నీ ధ్వంసం
- చేసేది లేక కాళ్లబేరానికి వచ్చిన పాక్ పాలకులు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విజ్ఞప్తిని అంగీకరించిన భారత్
- ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం

**న్యూఢిల్లీ,**
దెబ్బకు దిమ్మ తిరిగింది. నడ్డి విరిగి..నడవలేని పరిస్థితుల్లో పాకిస్తాప్ కాళ్లబేరానికి వచ్చింది. నేరుగా భారత్ కాళ్లనే పట్టుకున్నా...కాదనడంతో అమెరికాను ఆశ్రయించింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో చెప్పించింది.ఐదు రోజుల్లోనే పాక్ ఇక ముందుకు అడుగు వేయలేని దుస్థితికి చేరింది. -మిగతా 3 లో



## ఆపరేషన్ సిందూర్ లో కీలక ఉగ్రవాదులు హతం

వివరాలు వెల్లడించిన రక్షణశాఖ వర్గాలు

**న్యూఢిల్లీ,**
ఆపరేషన్ సిందూర్‌లో జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే తోయిబా ఉగ్ర సంస్థలకు సంబంధించిన కీలక ఉగ్రవాదులను భారత ఆర్మీ మట్టుబెట్టినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మే 7వ తేదీ బుధవారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని లష్కరే తోయిబా, జైషేతోపాటు- తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత ఆర్మీ దాడి చేసింది. భారత దాడుల్లో 100మందికి పైగా ఉగ్రవాదులు మరణించినట్లు- అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే, చనిపోయిన వారిలో లష్కరే తోయిబా, -మిగతా 3 లో

# కాశ్మీర్ ప్రజలకు అండగా ఉంటాం

-మృతుల కుటుంబాలకు పదిలక్షల పరిహారం
-కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడి



**శ్రీనగర్, ప్రజా స్వేచ్ఛ మే 10**
గత రెండు రోజుల నుంచి జమ్మూకశ్మీర్ సరిహద్దు ప్రాంతాలపై పాక్ జరుపుతున్న దాడుల్లో దాదాపు 20మంది పౌరులు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నష్టపరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం ఎప్పటికీ మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రస్థావరాలను భారత్ ధ్వంసం చేయడంతో.. పాక్ కూడా సరిహద్దు ప్రాంతాల్లో ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. నియంత్రణ రేఖ వెంట పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి దాడులకు తెగబడుతోంది. కశ్మీర్‌లోని శ్రీనగర్, రాజౌరి, పూంఛ్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో పాక్ డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో జమ్మూకశ్మీర్ ప్రభుత్వ అధికారి రాజ్‌కుమార్ థప్పా సహా దాదాపు 20మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా..పదుల సంఖ్యలో గాయపడ్డారు. పౌరులు, ప్రభుత్వ ఉన్నతాధికారి మృతి పట్ల జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కరోజు ముందే తాను అధ్యక్షత వహించిన ఆన్‌లైన్ సమావేశంలో రాజ్‌కుమార్ పాల్గొన్నారని.. ఇంతలోనే రాజౌరిలోని ఆయన ఇంటిపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. శనివారం వేకువజామున కూడా భారత్‌పై పాకిస్థాన్ సైన్యం దాడులకు పాల్పడింది. రాత్రి నుంచే సరిహద్దు రాష్ట్రాల్లో కొన్నిచోట్ల బాంబుపేలుళ్లు వినిపించడంతో అధికారులు అప్పటికప్పుడు విద్యుత్తు సరఫరా నిలిపివేసి 'బ్లాకౌట్' పాటించారు. శ్రీనగర్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో ఉదయం కూడా పేలుళ్ల శబ్దాలు వచ్చినట్లు- స్థానికులు పేర్కొన్నారు. కాగా పాక్ దాడులను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది. సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు సైరన్లు మోగిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో మరోసారి శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో భారీగా పేలుళ్లు సంభవించినట్లు- శబ్దాలు వచ్చినట్లు- అధికారులు పేర్కొన్నారు.

# భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ ట్రక్కు ప్రారంభం



**రాయ్‌పూర్, ప్రజా స్వేచ్ఛ**
అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ శనివారం భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ ఇంధన సెల్ ట్రక్కును ప్రారంభించింది. దీని ద్వారా కాలుష్య రహిత రవాణాను ప్రోత్సహించవచ్చు. ఈ హైడ్రోజన్-శక్తితో నడిచే ట్రక్కులు కంపెనీ లాజిస్టిక్స్ కార్యకలాపాల్లో ఉపయోగించే డీజిల్ వాహనాలను క్రమంగా భర్తీ చేయనున్నాయి. స్మార్ట్ టెక్నాలజీ, మూడు హైడ్రోజన్ ట్యాంకులతో కూడిన ప్రతి ట్రక్కు 200 కిలోమీటర్ల పరిధిలో 40 టన్నుల వరకు సరుకును తీసుకెళ్లగలదు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి రాయ్‌పూర్‌లో మొదటి ట్రక్కును జెండా ఊపి ప్రారంభించారు. గారే పెల్మా బ్లాక్ నుండి రాష్ట్ర విద్యుత్ ప్లాంట్‌కు బొగ్గును రవాణా చేయడానికి ఇది ఉపయోగించబడుతుంది. భారతదేశంలో మొట్టమొదటి హైడ్రోజన్-శక్తితో నడిచే ట్రక్కును ఛత్తీస్‌గఢ్‌లో ప్రారంభించడం రాష్ట్ర స్థిరత్వానికి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని సీఎం అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మన కార్బన్ పాదముద్రను గణనీయంగా తగ్గిస్తాయియని, పరిశ్రమకు కొత్త ప్రమాణాన్ని నిర్దేశిస్తాయని తెలిపారు. దేశ విద్యుత్ డిమాండ్లను తీర్చడంలో ఛత్తీస్‌గఢ్ ముందంజలో ఉండటమే కాకుండా స్థిరమైన పద్ధతులను అవలంబించడంలో కూడా ముందుందని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ యాజమాన్యంలోని ఛత్తీస్‌గఢ్ స్టేట్ పవర్ జనరేషన్ కంపెనీ లిమిటెడ్, గారే పెల్మా బ్లాక్‌కు గని డెవలపర్, ఆపరేటర్‌గా అదానీ ఎంటర్‌ప్రైజెస్‌ను పోటీ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా నియమించింది. ఈ ప్రాజెక్ట్ అదానీ నేచురల్ రిసోర్సెస్ అదేవిధంగా అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో భాగమైన అదానీ న్యూ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మధ్య ఉమ్మడి ప్రయత్నం. హైడ్రోజన్-శక్తితో నడిచే ట్రక్కుల కోసం ఈ చొరవ అదానీ గ్రూప్ డీకార్బనైజేషన్, బాధ్యతాయుతమైన మైనింగ్ పట్ల నిబద్ధతకు ఒక ముఖ్యమైన అడుగు అని అదానీ ఎంటర్‌ప్రైజెస్ సీఈఓ డాక్టర్ వినయ్ ప్రకాశ్ అన్నారు. స్థిరమైన మైనింగ్ పద్ధతుల్లో కొత్త ప్రమాణాలకు మార్గదర్శకత్వం వహిస్తూనే అందరికీ సరసమైన, నమ్మదగిన విద్యుత్‌ను నిర్ధారించడం తమ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు.

# అందాల పోటీలపై అక్కసు ఎందుకో

-రాష్ట్రప్రతిష్టను దెబ్బతీస్తున్న కవిత
-భువనగిరి ఎంపి చామలవిమర్శలు



**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**
రాష్ట్ర ప్రతిష్టను ఎమ్మెల్సీ కవిత దెబ్బ తీయాలని చూస్తున్నారని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. మిస్ వరల్డ్ పోటీలపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం కేవలం ఒక ఫెలిసేటేటర్ మాత్రమేనని ఆయన అన్నారు. రాష్ట్రం చాలా సేఫెస్ట్ ప్లేస్ అని, తెలంగాణలో పెట్టు-బడులు పె-÷-టటొ-చ్చని, తెలంగాణలో ఇంత పెద్ద ఈవెంట్ చేయాలన్న ఉద్దేశ్యంతోనే నాలుగు నెలల క్రితం తెలంగాణను ఈ ఈవెంట్ కోసం ఎంపిక చేశారని ఆయన తెలిపారు. తెలంగాణ మీద నమ్మకంతో ఇక్కడ ఈవెంట్ పెట్టు-కున్నారన్నారు. ఈ రోజు మిస్ వరల్డ్ లిమిటె-డ్ అనే కంపెనీ ఇక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆ కంపెనీ ఏదైనా నిర్ణయం తీసుకొని ఈ ఈవెంట్‌ను పోస్ట్ ఫోన్ చేయాలనుకుంటే తెలంగాణ ప్రభుత్వం వారికి సహకరిస్తుందని, వాళ్లు పోటీలు నిర్వహించాలని అనుకున్నప్పుడు మనం వాటిని పోస్ట్ ఫోన్ చేయలేమని ఆయన స్పష్టం చేశారు. 105 దేశాల నుంచి మిస్ వరల్డ్, మిస్ కంట్రీ-స్ వచ్చి ఇక్కడ మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొంటు-న్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే వాళ్లతో పాటు-వాళ్ల కుటు-ంబ సభ్యులు మొత్తం కలిపి ఒక మూడు నుంచి నాలుగు వందల మంది డెలిగేట్స్ తెలంగాణలో ఉన్నారని ఆయన చెప్పారు. వీళ్లతో పాటు ఈవెంట్ నడిపించే స్పాన్సర్షిప్ చాలా మంది ఇక్కడే ఉన్నారని, వాళ్లు తీసుకోవాల్సిన నిర్ణయమని ఆయన చెప్పుకొచ్చారు. రాజకీయం చేయాలన్న దురుద్దేశం నుంచి దూరంగా ఉండి వాస్తవాలు మాట్లాడాలని ఎంపి చామల ఎమ్మెల్సీ కవితకు ఆయన సూచించారు.

# భారత్ దాడితో పాక్‌లో వణుకు


-సైనికదాడి ఆపితే మేమూ దిగివస్తాం
-పాక్ విదేవాంగ మంత్రి ఇషాక్ దార్ వెల్లడి



**ఇస్లామాబాద్, ప్రజా స్వేచ్ఛ**
భారత్ తమపై దాడి చేస్తే ఎదురుదాడికి దిగుతామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించిన పాక్ ఇప్పుడు మాట మార్చేసింది. పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాకిస్తాన్ విదేశాంగమంత్రి ఇషాక్ దర్ ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ దాడులు ఆపితే తాము ఆపుతామని ఇషాక్ దర్ స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య ఉద్రక్తతల నేపథ్యంలో తాము తగ్గింపునకు సిద్ధంగా ఉన్నామని, అయిత భారత్ దాడులు ఆపితే తాము తగ్గుతామని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని అమెరికాకు స్పష్టం చేశామని వివరించారు. ఇరుదేశాల మధ్య దాడుల వల్ల పాక్ ఆర్థిక పరిస్థితి కుదేలవ్వడం, ప్రజల పరిస్థితులు అధ్వానంగా మారే ప్రమాదం ఉండడంతో.. ఈ యుద్ధ వాతావరణాన్ని రూపుమాపడం కోసం న్యూఢిల్లీతో చర్చలు జరపడానికి ఇస్లామాబాద్ సిద్ధంగా ఉందని పాక్ అధికారిక వర్గాలు వెల్లడించాయి. భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో పరిస్థితులు చేయి దాటకముందే దాడుల నివారణకు చర్యలు తీసుకోవాలని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇరుదేశాలకు సూచించారు. ఈ నేపథ్యంలో పాక్ విదేశాంగశాఖ మంత్రి ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. గురువారం రాత్రి నుంచి పాక్ భారత సరిహద్దు ప్రాంతాల్లో దుస్సాహసానికి ఒడిగడుతూనే ఉంది. బారాముల్లా నుంచి భుజ్ వరకు 26 ప్రాంతాల పైకి వరసగా డ్రోన్లు ప్రయోగించింది. ముఖ్యంగా శ్రీనగర్ విమానాశ్రయాన్ని, అవంతీపొరా వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకొని డ్రోన్లను ప్రయోగిస్తూ.. విఫలయత్నం చేస్తుండగా, దాయాది చర్యలను భారత సైన్యం తిప్పి కొడుతోంది. శనివారం మరోసారి జమ్మూ, ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, జైసల్మేర్, బాడ్‌మేడ్, భుజ్ తదితర ప్రాంతాలపై వీటిని మళ్లీ పంపేందుకు ప్రయత్నించగా భారత సైనికులు వాటిని కూల్చివేశారు.

# మేమెవరి జోలికి వెళ్లం మా జోలికి వస్తే మాత్రం వదిలి పెట్టం

-బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ పోస్ట్



**ముంబై, ప్రజా స్వేచ్ఛ మే 10**
పహల్గాం ఘటనకు ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ పెట్టిన పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. సైనికులకు సెల్యూట్ చేస్తూ దీనిపై స్పందించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన ఇమేజ్‌ను పంచుకున్న రణ్‌వీర్.. ఎవరి పనులు వాళ్లు చేసుకునే వారిని మేం ఇబ్బందిపెట్టం. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఇబ్బందిపెట్టాలని మా జోలికి వస్తే మాత్రం వదిలిపెట్టం. మన సాయుధ దళాల ధైర్యానికి సెల్యూట్ అని రాసుకొచ్చారు. ఈ ఆపరేషన్‌లో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోన్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌పై టాలీవుడ్, బాలీవుడ్ సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. చిరంజీవి, అల్లు అర్జున్, ఎన్టీఆర్, అక్షయ్ కుమార్, రితేశ్ దేశ్‌ముఖ్, నిమ్రత్ కౌర్‌లు సైనికుల సేవలను కొనియాడారు. మీ వెంటే మేమున్నామని సోషల్ మీడియాలో పోస్ట్‌లు షేర్ చేశారు. ఇక మరోవైపు రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లతో దాడులు చేస్తోంది. భారత ఆర్మీ వాటిని సమర్థంగా ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో భారత్ – పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు రష్యా అండ


రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ వెల్లడి



**మాస్కో,ప్రజా స్వేచ్ఛ మే 10**
ఉగ్రవాదంపై పోరాడుతున్న భారత్‌కు తమ మద్దతు ఉంటుందని రష్యా మరోసారి స్పష్టం చేసింది. మునుపటి ఒప్పందాల ప్రకారం ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సంప్రదింపుల ప్రక్రియలో ఉన్న మిలిటరీ ఆర్డర్లను వెంటనే అందజేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొంది. భిన్న రూపాల్లో ఉన్న ఉగ్రవాదంపై పోరాడుతున్న మనకు పూర్తి మద్దతు ఇస్తామని రష్యా హామీ ఇచ్చింది. ఇప్పటికే అమల్లో ఉన్న ఒప్పందాల ప్రకారం ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతుందని రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ పేర్కొన్నారు. రష్యా విజయోత్సవాల్లో ఆయన భారత్ పరతినిధిగా పాల్గొన్నారు. పుతిన్‌నుకలిసి అభినందనలుతెలిపారు. మాస్కో పర్యటన ముగించుకొని భారత్‌కు బయలుదేరిన ఆయన అక్కడ మీడియాతో మాట్లాడారు. మాస్కోలో నిర్వహించిన విక్టరీ డే పరేడ్‌లో భారత్ తరఫున రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ పాల్గొన్నారు. అనంతరం రష్యా రక్షణశాఖ సహాయ మంత్రి అలెగ్జాండర్ ఫోమిన్‌తో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. గతంలో రూపొందించుకున్న నిబంధనలు, వరుస సంప్రదింపుల ద్వారా సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. సీమాంతర ఉగ్రవాదంపై చేస్తున్న పోరాటానికి మద్దతు ప్రకటించడంపై రష్యాకు భారత్ ధన్యవాదాలు తెలిపింది.

# శంషాబాద్ పరిధిలో డ్రోన్ల నిషేధం

సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి



**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ మే 10**
నగరంలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. విమానాశ్రయానికి 10 కి.మీ. పరిధిలో డ్రోన్లపై నిషేధం విధించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- సీపీ తెలిపారు. డ్రోన్లపై నిషేధం జూన్ 9 వరకు అమల్లో ఉంటుందని చెప్పారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు- హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు చెప్పారు. ఆకస్మిక శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దని విజ్ఞప్తి చేశారు. బాణసంచా పేలుళ్లను ఉగ్ర కార్యకలాపాలుగా తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందన్నారు. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో పౌరులు సహకరించాలని, పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# ఉగ్రదాడి ఇక యుద్ధ చర్యే

(మొదటి తరువాయి)

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన త్రివిధ దళాధిపతులతో జరిపిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించాలని, అంతే తీవ్ర స్థాయిలో బదులివ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని తెలిసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ ఈ కీలక సమావేశంలో పాల్గొన్నారు. భారత్‌లో 26 లొకేషన్లపై పాక్ డ్రోన్ దాడులకు ప్రతిగా శనివారం తెల్లవారు జామున నాలుగు పాక్ ఎయిర్‌బేస్‌లపై భారత్ దాడులు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ ఈ సమావేశం నిర్వహించారు. దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రయోజనాలను దెబ్బతీసేలా భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలకు పాల్పడినా దానిని యుద్ధ చర్యగా పరిగణించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇకపై ఉగ్రవాద చర్యలను కేవలం అంతర్గతా భద్రతా చర్యలుగానే పరిగణించలేమని, ప్రతిస్పందన అత్యంత భీకరంగా ఉంటుందనే ప్రత్యక్ష హెచ్చరిక సందేశాన్ని భారత్ ఇచ్చినట్లయింది. భారత్-పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ కీలక పరిణామం చోటు-చేసుకుంది. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రష్టాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. విమానాశ్రయాలు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాయాది ఈ చర్యలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే గత రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ చేసిన డ్రోన్ల దాడులను భారత ఆర్మీ సమర్థంగా ఎదుర్కొంది. ఆ దాడులకు ప్రతిస్పందనగా భారత ఆర్మీ ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లపై ఎటాక్ చేసి ధ్వంసం చేసింది. దానికి సంబంధించిన వీడియోను ఇండియన్ ఆర్మీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. భారత సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ల నుంచి గతంలో భారత పౌరులు, భద్రతా దళాలపై దాడులకు ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడి నుంచి దాడులు కూడా చేశారు. భారత సైన్యం సత్వరమే స్పందించి ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. ఇప్పుడు లాంచ్‌ప్యాడ్‌ను ధ్వంసం చేయడంతో వారి మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలకు భారీ దెబ్బ తగిలిందని పోస్టులో భారత ఆర్మీ తెలిపింది.

# అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

(మొదటి తరువాయి)

భారత్ తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతం ఆలాపనతో పోటీలు మొదలయ్యాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించారు. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. భారత్, పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ 2025 పోటీలపై పడింది. ఈ క్రమంలో 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి సిఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. యుద్ధం నేపథ్యంలోనే దూరంగా ఉంటున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవ్వాల్సిన డిన్నర్‌ను కూడా రద్దు చేసినట్టుగా తెలిసింది. ఇండో,- పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని, లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈనెల 31వ తేదీ వరకు నగరంలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా ఈ పోటీలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు- చేస్తోంది. జూన్ 1వ తేదీన హైటె-క్స్‌లో గ్రాండ్ ఫినాలే జరుగనుండగా 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీ-ల్లో పాల్గొంటున్నారు.

# యుద్ధానికి బ్రేక్

(మొదటి తరువాయి)

భారత రక్షణ దళాల దెబ్బకు పాక్ కోలుకోలేని దెబ్బతింది. ఇక యుద్ధంకాదుకదా...భారత సైన్యం ముందు నిలబడలేని దుస్థితికి వచ్చింది. ఈ క్రమంలో యుద్ధం వద్దంటూ కాళ్లావేళ్లా పడింది. మరోవైపు ప్రతీ ఉగ్రదాడిని యుద్ధచర్యగానే పరిగణిస్తామని శనివారం భారత్ చేసిన ప్రటకనతో వణికిపోయింది. మరోవైపు బలూచీస్థాన్ స్వతంత్రం ప్రకటించకుంది. ఈ క్రమంలో భారత్‌తో తలపడలేని పరిస్థితిలో చేతులెత్తేసింది. ఇప్పటికే చేయాల్సిన నష్టం చేసిన భారత్ కూడా ...కాల్పుల విరమణకు సరేనంది. అయితే..షరతలు వర్తిస్తాయని తేల్చిచెప్పేసింది. ఈ క్రమంలో విదేశాంగ మంత్రి జై శంకర్ కాల్పుల విరమణ ప్రకటిస్తూ ట్వీట్ చేశారు. మొత్తంగా పహల్గామ్ ఊచకోత తరవాత..పివోకెలో ఉగ్ర శిబిరాలపై దాడితో పాక్ దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయ్యింది. తామేమీ తక్కువ తినలేదని బీరాలకు పోయి యుద్ధానికి కాలు దువ్వింది. గత బుధవారం భారత్ ఉగ్రశిబిరాలను ధ్వంసం చేయగానే ..పాక్ యుద్ధానికే దిగింది. దీంతో భారత్ తన దెబ్బ ఎలావుంటుందో రుచి చూపింది. ఈ దెబ్బకే దిమ్మతిరిగిన పాక్ చేతులెత్తేసింది. ఇప్పటికే అక్కడి ఎంపిలు పాక్‌ను దమ్మెత్తి పోశారు. యుద్ధం చేయలేమని హెచ్చరించారు. వినకుండా ఆర్మీ చీఫ్ మునీర్ ఒత్తిడితో కాలుదువ్వి...కాళ్లు విరగొట్టుకుంది. మొత్తంగా గత కొన్ని రోజులుగా భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్- పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు. శనివారం సాయంత్రం భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. భూ, గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడిం చారు. ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణపై విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాల్పుల విరమణ, సైనిక చర్యలను నిలిపివేయడంపై భారత్, పాక్ ఈ రోజు ఓ అవగాహనకు వచ్చాయన్నారు. ఉగ్రవాదం విషయంలో మాత్రం భారత్ తన రాజీలేని వైఖరిని కొనసాగి స్తుందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడితో కయ్యానికి కాలుదువ్విన పాకిస్తాన్ ఇప్పుడు భారత్ కన్నెర్ర చేయడంతో దిగ్గుతోచని పరిస్థితుల్లో పడింది. ఓవైపు ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందంటూ ప్రపంచ దేశాల ముంగిట రుణాల కోసం వెంపర్లాడుతూ, ఉద్రిక్తతలు తగ్గించేందుకు ముందుగా భారత్ చొరవ తీసుకోవాలంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. మరోవైపు, సొంత పౌరుల ప్రాణాలు బలపెట్టేందుకు నిస్సిగ్గుగా సిద్ధమవుతోంది. పాకిస్తాన్ దాడుల విషయంలో కేవలం ప్రతిసారీ మౌనంతో సాధ్యపడదని భారత్ ఇటీవల దాడులతో నిరూపించింది. ఈ క్రమంలోనే భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. భారత్, తన శక్తిని మౌనంగా చూపించకుండా, స్పష్టంగా వ్యూహాత్మకంగా పాకిస్తాన్ దురుద్దేశాలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఈ ప్రతిస్పందనతో పాక్ చివరికి వెనక్కి తగ్గింది. అమెరికా మధ్యవర్తిత్వంతో, కాల్పుల విరమణ ఒప్పందానికి భారత్ అంగీకరించింది. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఈ పరిస్థితులకు ముగింపు లభించింది. అయితే శాంతి అంటే బలహీనత మాత్రమే కాదు. అది సమర్థత, స్థిరత్వం, దేశ ప్రజల పట్ల నిబద్ధత గురించి ఆలోచించి తీసుకున్న నిర్ణయమని చెప్పవచ్చు. ఈ పరిణామం శాంతిని నిలుపు కోవడంతోపాటు సైనిక శక్తి ఎలా ఉపయోగిస్తుందో భారత్ మరోసారి పాకిస్తాన్ సహా అనేక దేశాలకు చూపించింది. ఈ క్రమంలో ఇరు దేశాల ప్రజల ప్రాణాల గురించి ఆలోచించిన భారత్ చివరకు శాంతి విధానానికి సమ్మతించింది. భారత్‌పై ఇటీవల పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆ దేశ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ తాజాగా మరోసారి తన నీచ బుద్ధిని, చేతకానితనాన్ని చాటుకున్నారు. ఇందుకు నిస్సిగ్గుగా పార్లమెంటును వేదికగా చేసుకున్నారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే మదర్సాలలో చదువుకునే విద్యార్థులను రెండవ రక్షణ కవచంగా ఉపయోగిస్తామని ఖవాజా ఆసిఫ్ పార్లమెంటులో ప్రకటించారు. అయితే భారతదేశం ప్రతీకార చర్యతో పాకిస్థాన్ పూర్తిగా భయపడింది. మధ్యవర్తిత్వం కోసం అమెరికాను ఆశ్రయించింది. అమెరికా భారత్- పాక్ మధ్య మధ్యవర్తిత్వం వహించింది. పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించింది. భారత్-పాకిస్తాన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు.. కాల్పుల విరమణకు భారత్-పాక్ అంగీకరించాయి.. భారత్-పాకిస్థాన్ మధ్య మధ్యవర్తిత్వం వహించాం.. రాత్రంతా భారత్-పాకిస్థాన్‌లతో చర్చలు జరిగాయి.. రెండు దేశాలకు నా అభినందనలు.. తక్షణమే కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే పాక్ గతచరిత్ర చూస్తే ఏనాడు కాల్పుల విరమణను పాటించలేదు. ఇప్పుడు ఎలా అంగీకరిస్తారన్నది చూడాలి.

# ఆపరేషన్ సిందూర్ లో కీలక ఉగ్రవాదులు హతం

(మొదటి తరువాయి)

జైషే ఉగ్రసంస్థల్లో కీలకంగా ఉన్న ముదస్సర్ ఖాదియన్ ఖాస్, హాఫీజ్ ముహమ్మద్ జమీల్, మొహమ్మద్ యూసుఫ్ అజార్, ఖలీద్ (అబు ఆకాషా), మొహమ్మద్ హసన్ ఖాన్ అనే ఐదుగురు ఉగ్రవాదులు ఉన్నారని వర్గాలు తెలిపాయి. ఇందులో మొహమ్మద్ యూసుఫ్ అజార్.. జైషే చీఫ్ మసూద్ అజార్ బావమరిది అని నివేదికలు వెల్లడించాయి. కాగా, ఈ దాడుల్లో మసూద్ ఇప్పటికే తన



సోదరుడిత్ సహా 10 కుటు-ంబ సభ్యులు, నలుగురు సన్నిహితులను కోల్పోయాడు. ఈ విషయాన్ని అంగీకరిస్తూ లేఖ కూడా విడుదల చేశాడు. ఎయిర్ ఇండియా హైజాక్ సూత్రదారి తొలగించబడిన ఈ ఉగ్రవాదులు పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థలలోని అత్యంత ఉన్నత స్థాయి వ్యక్తులలో కొందరు, లష్కరే తోయిబా మరియు జైషే మొహమ్మద్ రెండింటితో బలమైన సంబంధాలు కలిగి ఉన్నారు.

## ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

(మొదటి తరువాయి)

నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం పడింది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రిప్పిస్తోంది. కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్‌పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కేంద్ర బలగాలు హుటాహుటిన వెనుతిరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని వెంకటాపురం, ఆలూబాక, వీరభద్రవరం పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ ఇచ్చారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆదివారం ఉదయంలోగా భారత్- పాక్ బార్డర్‌కు బలగాలు వెళ్లనున్నాయి. కాగా.. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ దూకుడుగా సాగుతోంది. ఆపరేషన్ కగార్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భారీగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. గత కొద్దిరోజులుగా ఆపరేషన్ కర్రెగుట్టలు

పేరుతో మావోయిస్టులను ఏరివేసేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలపై సెర్చ్ కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు ఆగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్ కర్రెగుట్టల్లో పెద్ద ఎత్తున కూబింగ్ కొనసాగిస్తున్నారు. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టల చుట్టూ దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఉన్నాయి.

## 27న కేరళను తాకనున్న రుతుపవనాలు

(మొదటి తరువాయి)

ముందుగానే నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తున్నాయి. సెప్టెంబరు 17న రుతుపవనాల ఉపసంహరణ ప్రారంభమవుతుంది. ఆ తదుపరి నెల 15 నాటికి ఇది ముగుస్తుంది. ఈసారి వర్షపాతం సాధారణం కంటే అధికంగా నమోదు అవుతుందని ఐఎండీ ఏప్రిల్ నెలలోనే తెలిపింది. సాధారణం కంటే తక్కువగా వర్షపాతం కురిసే ఎల్‌నినో పరిస్థితులు లేవని చెప్పింది. భారత్‌లో 52 శాతం నికర సాగు భూమికి వానలే ఆధారం. భారత్‌లోని వ్యవసాయ ఉత్పత్తిలో దీని నుంచి 40 శాతం దిగుబడి వస్తుంది. ఇండియాలో ఆహార భద్రతతో పాటు- ఆర్థిక స్థిరత్వానికి నైరుతి రుతు పవనాలది ప్రధాన పాత్ర. 'నాలుగు నెలల రుతుపవన కాలంలో (జూన్ నుంచి సెప్టెంబర్ వరకు) భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దీర్ఘకాలిక సగటు- 87 సెంమీలో 105 శాతం వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశాం' అని అధికారులు అప్పట్లో ప్రకటించారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణంగా భారతదేశంలో దాదాపు 87 సెంమీ వర్షం పడుతుంది. దీనిని దీర్ఘకాలిక సగటు- అంటారు. ఈ సంవత్సరం మాత్రం మొత్తం వర్షపాతం 87 సెంమీలో 105 శాతం ఉంటు-ందని అంచనా వేశారు. అంటే 91.35 సెంమీ వర్షపాతం పడుతుందని అంచనా వేసినట్లు- లెక్క. దేశ వ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి నైరుతి రుతుపవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

## పాక్ అరాచకాలకు గట్టిగా సమాధానం చెబుతున్న మోడీ

(మొదటి తరువాయి)

పాకిస్తాన్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా భారత సైన్యం వీరోచితంగా పోరాటం చేస్తోందని అన్నారు. భారతదేశం మీద జరిగిన ఉగ్రవాదుల దాడికి గానూ పాకిస్తాన్ క్షమాపణ చెప్పాల్సింది పోయి.. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో, పౌర నివాసాలపై, సైనికులకు సంబంధించిన కేంద్రాలపై దాడులు చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల నిర్మూలన లక్ష్యంగా పోరాటం చేస్తున్న భారత సైనికులకు ఆత్మస్థయిర్యం, శక్తి, విజయం కలగాలని శనివారం బషీర్‌బాగ్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భారతదేశానికి మద్దతుగా భక్తులు నినాదలు చేశారు. జై శ్రీ రామ్.. జై రామ్ లక్ష్మణ్ జానకి.. జై బోలో హనుమాన్‌కి.. జై భవానీ.. జై శివాజీ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. దేశ భద్రత కోసం పోరాడుతున్న యోధుల రక్షణకు అమ్మవారి ఆశీర్వాదం కలగాలని కిషన్‌రెడ్డి మొక్కుకున్నారు.

## భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర

(మొదటి తరువాయి)

పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఒవైసీ పాల్గొన్నారు.భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లింలు ఉంటున్నారని.. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఓవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్థాన్.. ఆఫ్ఘనిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోందని, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు ముస్లింలు కాదా? ఆయన ప్రశ్నించారు. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తోందని, పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదన్నారు. భారత్‌లోని హిందువులు, ముస్లింల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోందని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు.ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తోందని, పహల్గామ్‌లో అతికిరాతకంగా అమాయక ప్రజలను హతమార్చిందని విమర్శించారు. అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారని, పాక్ భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. దేవుడి దయ వల్లే మనమందరం భారత్‌లో జన్మించామని, పవిత్ర మాసంలో చిన్నపిల్లలు, అమాయకులను చంపే పాక్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు. మాయకులను, చిన్నపిల్లలను చంపాలని ఇస్లాం చెప్పలేదని, ఇస్లాం పేరుతో పాక్ అసత్య ప్రచారం చేస్తోందని మండి పడ్డారు. పాక్ దాడులపై భారత్ వెనక్కి తగ్గేది లేదని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు అర్పిస్తారని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ మనదేశంలోని సామాన్యులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతోందని, దానికి తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఒవైసీ అన్నారు. భారత జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు.

## సంపాదకీయం

# గోబెల్స్ ప్రచారాన్ని నమ్ముకున్న పాక్ !

భాత్‌తో పోరాడే శక్తి లేకపోవడంతో ఇప్పుడు పాకిస్థాన్ అబద్దాల ప్రచారంలో దూసుకుపోతోంది. యుద్దంలో తామేదో విజయం సాధించి, భారత్‌పై పైచేయి సాధించామని ప్రపంచానికి తెలియచేసి మార్కులు కొట్టేయాలన్న తపనలో అబద్దాలను నమ్ముకుంది. అయితే పాక్ కుయుక్తులు తెలిసిన ప్రపంచదేశాలు వీటిని నమ్మకున్నా...ఫేక్ వార్తలను ప్రచారం చేస్తోంది. జర్మనీ నియంత వెంట ఉన్న గోబెల్స్‌ను మించి ప్రచారం చేస్తోంది. గోబెల్స్ ఉంటే ఆయన ఆశ్చర్య పోయేలా ప్రచారాలను పేలుస్తోంది. జన్మన్ నియంత హిట్లర్‌ను ముంచినట్లే ఇప్పుడు పాక్‌ను కూడా ఈ ప్రచారాలు ముంచడం ఖాయం. ఇకపోతే పాక్‌కు మద్దతుగా ఏ ఒక్కదేశం ముందుకు రావడం లేదు. అలాగే టర్కీ వచ్చినా దాని పాత్ర నామమాత్రమే. రెండురోజుల యుద్దానికే పాక్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. అనవసరంగా తోక కాల్చుకున్నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి ఏర్పడింది. భారత్ ప్రతిదాడులతో పాక్ కకావికలం అవుతోంది. అసలు యుద్ధం ముందున్నది. దీంతో పాక్ దిమ్మతిరిగేలా భారత్ సమాధానం ఇవ్వనుంది. ఇవన్నీ పాక్ పాలకులకు, అక్కడి సైన్యానికి తెలుసు. అయితే ప్రజలను నమ్మించాలి. నమ్మించలేక పోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారు. క్రికెట్ ఓడిపోతేనే అక్కడి ప్రజలు రాళ్లతో కొడతారు. అలాంటి యుద్ధమంటే ఆషామాషీ కాదు. అదుకే భారత్ బలగాలను దెబ్బ తీసామని, విమానాశ్రయాలు కూల్చామని, భారత్ యుద్ధవిమానాలను కూల్చేశామని అబద్దాలు ప్రచారం చేస్తోంది. దీనిని భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తోంది. అసలు వాస్వాలను ప్రపంచానికి తెలియచేస్తోంది. భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహిస్తున్న నేపథ్యంలో పాకిస్థాన్ తప్పుడు ప్రచారంతో సోషల్‌మీడియాలో ఇలా వక్రబుద్ధిని చాటుకుంటున్నది. దాయాది చేస్తున్న అసత్య ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం తిప్పికొడు తున్నది. సామాజికమాధ్యమాల్లో ప్రసారమవుతున్న వార్తల్లో నిజానిజాలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. శుక్రవారం మీడియాలో పలు అంశాలు ప్రచారం కాగా, వాటిపై పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ చేసి, దేశప్రజలకు వాస్తవాలకు నివేదించింది. పాకిస్థాన్‌తోపాటు పలు మీడియా సంస్థలు కూడా పాత ఫొటోలు, వీడియోలను ప్రస్తుత యుద్ధానికి సంబంధించినవిగా చిత్రీకరిస్తూ అసత్యప్రచారానికి పూనుకుంటున్నది. దీనిపై భారత్ ముందస్తుగా స్పందిస్తూ వాస్తవాలు, పారదర్శకతతో తప్పుడు సమాచారానికి చెక్ పెడుతూనే ఉన్నది. నిజానికి భారత్ ప్రతిదాడితో పాక్‌లో అనేక స్థావరాలు దెబ్బ తిన్నాయి. నాలుగు ఫైట్ జెట్లను భారత దళాలు కూల్చేశాయి. లాహోర్ విమాన వ్యవస్థను కుప్పకూల్చింది. ఇవన్నీ బయటకు రాకుండా పాక్ నానా తంటాలు పడుతోంది. ఇందుకోసం అబద్దాలను, అర్ధసత్యాలను ప్రచారం చేస్తోంది. వీటిని భారత రక్షణ శాఖ ఫోటోలతో సహా ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ ప్రపంచాన్ని అప్రమత్తం చేస్తోంది. అలాగే భారతదేశ ప్రజలు ఆందోళనకు, భావోద్వేగాలకు గురికాకుండా చూస్తున్నది. సందేహాలకు తావులేకుండా చేస్తున్నది. అంతేకాదు ప్రజలకు సైతం నకిలీ వార్తలను ఎలా గుర్తించాలో అవగాహన కల్పించే ప్రచారాలకు శ్రీకారం చుట్టింది. పాకిస్థాన్ వైమానికదళం శ్రీనగర్ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుందని, పలు జెట్ విమానాలను కూల్చడంతోపాటు–, భారత సైనికులను పట్టుకుందని, ఈ దాడిలో భారత్ తీవ్రంగా నష్టపోయిందని పాకిస్థాన్ మీడియా చానళ్లు ప్రచారం చేశాయి. పాక్ మంత్రులు సహా ఉన్నతాధికారులు ఆ కంటెంట్‌ను ప్రచారం చేశారు. భారత్ దీనిపై వెంటనే స్పందించింది. రియల్ టైమ్ ఫ్యాక్ట్‌చెకింగ్ ద్వారా ఆ వీడియో మూలాలను గుర్తించింది. పాక్ అసత్య ప్రచారానికి చెక్ పెట్టింది. వాస్తవానికి ఆ దృశ్యాలు 2024 ప్రారంభంలో పాకిస్థాన్‌లోని ఖైబర్‌లో జరిగిన మత ఘర్షణలకు సంబంధించినవిగా తేటతెల్లం చేసింది. తమదేశంలోనే జరిగిన దాడిని భారత్‌లో జరిగిన దాడిగా నమ్మించే ప్రయత్నం పాక్ చేసింది. భారత బ్రిగేడ్ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసినట్టు పాకిస్థాన్ మరో పుకారును సృష్టించింది. దానిని కూడా భారత్ తేటతెల్లం చేసింది. సెప్టెంబర్ 2024లో రాజస్థాన్‌లోని బార్మర్‌లో ఎంఐజీ 29 జెట్ క్రాష్ అయింది. ఆ పాత చిత్రాన్నే వక్రీకరించి పాకిస్థాన్ అనుకూల సోషల్ మీడియా అసత్య ప్రచారానికి తెరతీసింది. దానిని కూడా భారత్ ఆధారాలతో బయటపెట్టింది. కశ్మీర్‌లో కనీసం 3 భారతీయ జెట్‌లు కూలిపోయాయని చైనా డైలీ ప్రచారానికి పూనుకుంది. అయితే భారత్ దానిలో నిజానిజాలను బయట పెట్టింది. చైనా డైలీ ప్రచారం చేసిన చిత్రం 2019 నాటి ఒక సంఘటనకు సంబంధించిందని ఆధారాలతో బయటపెట్టింది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేరిట ఫేస్‌బుక్‌లో దుండగులు ఒక ఫేక్ అకౌంట్‌ను సైతం సృష్టించారు. పాకిస్థాన్ రహస్యంగా సైబర్ అటాక్స్ చేస్తున్నదని, పౌరులు మెసేజ్‌లను క్లిక్ చేయవద్దని తెలుపుతూ ఆ అకౌంట్‌లో ఒక పోస్టును పెట్టారు. భారత్ వెంటనే దీనిపై స్పందించింది. అజిత్ దోవల్‌కు ఫేస్‌బుక్ అకౌంటే లేదని తేల్చిచెప్పింది. నకిలీ ప్రొఫైల్ అని వెల్లడించింది. ముజఫరాబాద్‌లో సుఖోయ్ 30ఎంకేఐ విమానం కూలిపోయిందని, అందులో ఒక భారతీయ పైలట్ సజీవంగా ఉన్నాడని పాకిస్థాన్ సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రచారానికి పూనుకున్నాయి. అయితే అది అవాస్తమని భారత్ తేల్చింది. భారత వైమానిక దళానికి చెందిన ఈ సుఖోయ్ 2014 అక్టోబర్14 మహారాష్ట్రలోని పూణే– అహ్మద్‌నగర్ హైవే సమీపంలోని కుల్వాడి గ్రామంలోని ఉండ్రేవస్తి వద్ద కూలిపోయింది. దానిని తాజా యుద్ధానికి సంబంధించిందంటూ పాక్ వక్రీకరించింది. దానిని పాక్ ఆర్మీ కూల్చినట్లుగా ప్రాచారం చేసుకుంది. ఆ పోస్ట్‌ను షేర్ చేయవద్దని భారత్ స్పష్టంచేసింది. జమ్మ వైమానికదళ స్థావరంలో భారీగా వరుస పేలుళ్లు జరిగాయని కూడా పాక్ ప్రచారానికి తెరతీసింది. దాన్ని కూడా భారత్ తిప్పికొట్టింది. పాక్ ప్రచారం చేస్తున్న ఫొటో ఆగస్టు 2021లో కాబూల్ విమానాశ్రయంలో జరిగిన పేలుడుకు సంబంధించినదని బహిర్గతం చేసింది. తప్పుడు సమాచారంతో మోసపోవద్దని, కంటెంట్‌ను షేర్ చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని పౌరులకు సూచించింది. జలంధర్‌లో జరిగిన డ్రోన్ దాడికి సంబంధించిన వీడియోను ప్రజల్లో భయాందోళనలను సృష్టించడానికి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయితే అది ఎప్పుడో పొలాల్లో జరిగిన అగ్నిప్రమాదానికి సంబంధించిన వీడియో అని తేల్చింది. అదేవిధంగా పాకిస్థాన్ సైన్యం ఒక భారతీయ సైనికపోస్ట్‌ను నాశనం చేసిందని, అందుకు సంబంధించినదిగా చెప్తూ ఓ వీడియో వైరల్ చేసింది. అది అసత్యమని పీఐబీ గుర్తించింది. భారత సైన్యంలో 20 రాజ్ బెటాలియన్ అనే యూనిట్ లేదని, ఆ వీడియో ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రచారం చేస్తున్నారని తెలిపింది. భారతదేశంపై పాకిస్థాన్ ప్రతీకారంగా క్షిపణి దాడి చేసిందనే సోషల్ మీడియాలో ఓ వీడియో చక్కర్లు కొడుతున్నది.

# అందాలూ సరుకులూ

"దునియా దేశాల మహిళామణుల్ని, అందాల బందీఖానాలేసి, ఆడదేహాలతో ఆడే జూదాలు. అందాలంటే ఆడోళ్లకే పేటెంట్స్ అంటగట్టి, గంటకొట్టింది పేట్రియార్కీ పెత్తనమే. యాపార సోపాన సామ్రాజ్యాలకు కార్పొరేట్ కాస్మటిక్స్‌ల కరిగిచ్చి, కొలతల కొలిమిల్లో కోతలు పడే ఫాన్సీ ప్లాస్టిక్ అందసందాల విందులకు మహిళా మాంసం కొట్టులు పెట్టి సరుకు సౌదలు అమ్ముకునే సంతలు" ఈ అందాల పోటీలు అని ఈ పోటీల అంతఃసారాన్ని కవిత్వీకరిస్తారు ప్రముఖ కవయిత్రి జూపాక సుభద్ర. అసలు అందమంటే ఏమిటో, వాటికి పోటీలు నిర్వహించడంలోని అసలు ఉద్దేశ్యాలు ఎప్పుడూ చర్చనీయాంశమవుతూనే ఉన్నాయి. వివాదాలు, వ్యతిరేకతలు ఎన్ని ఉన్నా ప్రపంచ సుందరి పోటీలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పుడు మన రాష్ట్రంలోనే హైద్రాబాదు నగరం అందుకు వేదికయింది. ఈ పోటీ కార్యక్రమాన్ని ఇక్కడి విద్యార్థినులు తిలకించి స్ఫూర్తి పొందాలని ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది కూడా. సాధికారత, ఆత్మవిశ్వాసం, యువతలో కలుగచేస్తుందని నిర్వాహకులు భావిస్తున్నట్లు ప్రకటించారు. నిజంగా అమ్మాయిలకు ప్రేరణ స్ఫూర్తి కలిగిస్తాయా ఇవి? అందమె ఆనందం, ఆనందమె జీవిత మకరందం' అంటాడు ఓ సినీ గీత రచయిత. ఆనందాన్ని కలిగించేదే అందమని కవి హృదయం, ఎవరికి దేనివల్ల ఆనందం కలుగుతుందో ఎలా చెబుతాము! 'అందమనేది చూసేవాళ్ల చూపులో ఉంటుందన్నది ఓ ఆంగ్ల సామెత. ఒకరికి అందంగా కనిపించింది మరొకరికి కనిపించకపోవచ్చు. అందం కొలతల ప్రమాణాల్లో, రంగుల్లో, ధరించే దుస్తుల్లో ఉండదు. "నిజమైన అందం శాశ్వతమైన ఆనందాన్ని కలిగిస్తుంది" అంటాడు జాన్ కీట్స్. 'లోకో భిన్న రుచి' అన్నట్లు వివిధ సాంస్కృతిక జీవన పరిణామాల్లో రూపుదిద్దుకునే ఒక మానసిక భావనే అందం. అది భిన్న ప్రాంతాలలో భిన్న రీతులుగా ఉంటుంది. మరిప్పుడు ప్రపంచమంతటికీ అందమయినదీ అని ఎంపిక చేయడంలో సమంజసత్వం ఏమున్నది?




అసలు అందమంటే రూపానికి సంబంధించినదే కాదు. భారతీయ తాత్విక ఆలోచనతో చూసినా 'సత్యం శివం సుందరం' అంటాడు. సత్యమే శివం, శివమే సుందరం. భౌతికమైన అందం శాశ్వతమైనది కాదంటారు. అసలు వస్తువుకీ, మనిషికి సంబంధించినది కాదు. మనస్సుకి సంబంధించినది. అందుకే 'ఆత్మ సౌందర్యం' అనే మాట వింటాం. అదే మనిషి మూలతత్త్వానికి సంబంధించినది. ప్రేమపూరిత మనసు, దయ, కరుణ, సుహృద్భావం వంటి వాటితో మనసు నిండి ఉంటే, ఆ రకమైన సానుకూల భావతరంగాలు మనిషిని కాంతివంతం చేస్తాయి. అప్పుడు అందంగా కనిపిస్తారు. అంతేకాదు, మనం చేసే పనితో, ప్రవర్తనతో, సామర్థ్యాలతో, సాధికారతను, ఆత్మవిశ్వాసాన్ని పొందుతాము తప్ప కేవలం రూపంతోకాదు. వాస్తవంగా పంటను సృష్టించే చేతులది అందం. కాలువలు పారించే కష్టానిది అందం. భవనాల్ని, మందిరాల్ని నిర్మించే శ్రమఫలాలు అందం. అందుకే "శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనేలేదోరు" అన్నాడు శ్రీశ్రీ. ఎన్నెన్నో చేతులు నిత్యం శ్రమిస్తూ స్వేదాన్ని ధారపోయటం ద్వారానే మనం అందమైన దుస్తుల్ని, అలంకరణల్ని చేసుకోగలుగుతున్నాము. "కారులో షికారు కెళ్లే పాలబుగ్గల పసిడిచాన, నీ బుగ్గ మీద గులాబిరంగు ఎలా వచ్చెనో చెప్పగలవా! నిన్ను మించిన కన్నెలెందరొ మండుటెండలో మాడిపోగ, వారి బుగ్గల నిగ్గు నీకు వచ్చి చేరెను తెలుసుకో"అని వివరించాడు ఆత్రేయ.

మంచి మనసు, బాధ్యతగల ప్రవర్తన, సామాజిక అవగాహన, వాస్తవిక మానవీయ సంబంధాలను కలిగి ఉండటంలోనే నిజమైన అందం ప్రస్ఫుటమవుతుంది.

కానీ నేటి అందాన్ని ప్రామాణికరించేది మీడియా, మార్కెటింగ్, వ్యాపారాలు, ప్రభుత్వాలు, ఇతర సంస్థలు. ఈ శక్తులే యువతను ప్రభావితం చేస్తున్నాయి. ప్రదర్శన, సౌందర్య సాధనాలు, దుస్తులు, ప్రవర్తన మొదలైన అంశాల ఆధారంగా తీర్చిదిద్దుతున్నారు. అందాల పోటీలు కేవలం అందాన్ని ప్రదర్శించటానికే కాదు, సమాజంపట్ల బాధ్యత, సమస్యల్లో ఉన్నవారికి చేయూత, సంతోషాలతో కూడిన అందమైన ప్రపంచాన్ని సృష్టించడానికని నిర్వాహకులు చెబుతున్నారు. కానీ గత సుందరీమణుల ప్రచారమంతా సౌదర్య సాధనాల ప్రచారానికి, సినిమాలకి, సరుకుల మార్కెటింగ్ పెరుగుదలకు ప్రచారానికే వినియోగపడింది. ఇది ప్రపంచవ్యాపిత ఏకరూప వ్యాపార ఏర్పాటుకు చేసే తంతు మాత్రమే. ఈ దేశంలోని 35శాతం మంది అమ్మాయిలకు పోషక విలువలుగల ఆహారం అందటంలేదు. మొత్తం విద్యా శాతంలో బాలికల విద్యా శాతం తక్కువగానే ఉంది. వివక్షతకు, ఇంట్లో చాకిరికి, హింసకు గురవుతున్న మహిళల సంఖ్య తగ్గడమేలేదు. వీటి గురించిన చర్చ ఏమీ మనముందులేదు. వారి సాధికారతకు తీసుకునే చర్యలూ కానరావు. కానీ అందాల పోటీల పేరుతో వ్యాపార సరుకుల మోహాన్ని పెంచడమే కాదు, స్త్రీల వ్యక్తిత్వాన్ని అందానికి, ప్రదర్శనకు పరిమితం చేస్తున్నారు. అందమైన సరుకుగా మారుస్తున్నారు. తెలంగాణ సంస్కృతికి ఇది పూర్తి వ్యతిరేకమైనది. కొంగు నడుముకు చుట్టి కొడవళ్లు చేతబట్టిన చైతన్య సంస్కృతి ఇక్కడి మహిళలది.

# ఆందోళనలో మానవాభివృద్ధి

ప్రపంచ మానవాభివృద్ధి ప్రగతి గడచిన మూడున్నర దశాబ్దాల్లో అత్యంత తక్కువ నమోదు కావడం పట్ల ఐక్యరాజ్య సమితి చీఫ్ అంటానియో గుబెరస్ వ్యక్తపర్చిన ఆందోళన మానవాళికి హెచ్చరిక. కరోనా మహమ్మారితో పూర్తిగా రెండు సంవత్సరాలు ఆర్థిక వ్యవస్థ స్తంభించిన అనంతరం మానవాభివృద్ధిలో సుస్థిరత నెలకొని మరింత మెరుగుదల దిశగా పయనించాల్సింది పోయి అధమ స్థాయికి దిగజారడం ఆత్మవిమర్శనాపూర్వకంగా ఆలోచించాల్సిన విషయం. 2024 సంవత్సరానికి ఐరాస అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి) ప్రపంచ మానవాభివృద్ధి నివేదికను మంగళవారం వెలువరించింది. కృత్రిమ మేధ యుగంలో ప్రజలు, అవకాశాలపై నివేదిక విశ్లేషించింది. మానవాభివృద్ధి ప్రగతి నిర్ణయించుకున్న లక్ష్యాలకనుగుణంగా లేదు. మానవాభివృద్ధి తక్కువ ఉన్న దేశాలు, ఎక్కువ ఉన్న దేశాల మధ్య అసమానతలు తీవ్ర స్థాయిలో ఉన్నాయని నివేదిక కుండబద్దలు కొట్టింది. ఈ అసమానతలు వరుసగా నాల్గవ తడవ కూడా మరింతగా విస్తరించడం ఆందోళన కలిగించే విషయం. ఆర్థిక, పర్యావరణ షాక్‌లు మానవాభివృద్ధికి తప్పవని, వాణిజ్య ఉగ్రవాదం పర్యవసానాలూ వెంటాడుతున్నాయని, రుణ సంక్షోభం, నిరుద్యోగిత పెరుగుతాయని క్లిష్టతర భవిష్యత్‌ను ఆవిష్కరించింది. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్–ఎఐ)కు హ్యూమన్ ఫేస్ ఉండాలన్న హితబోధ జాగరూకతను సూచిస్తుంది. విద్య, ఆరోగ్య రంగాలను ఆధునీకరించాలన్న సిఫారసు తక్షణం కార్యాచరణలో పెట్టాల్సి ఉంది. మానవాభివృద్ధి



సూచిలో భారతదేశం ర్యాంక్ గతం కంటే స్వల్పంగా మెరుగుపడినా ఆర్థిక అసమానతలు, లింగ వివక్ష సవాళ్లను సృష్టిస్తూనే ఉన్నాయని యుఎన్‌డిపి నివేదికతో తెలుస్తుంది. 193 దేశాల్లో మన దేశం స్థానం 130. అదే 2022లో మన ర్యాంక్ 133. సుదీర్ఘ, ఆరోగ్యకర జీవితం, జ్ఞానాన్ని సంపాదించడం, మంచి జీవన ప్రమాణం.. ఈ మూడు ప్రధాన అంశాల్లో మన దేశం బలంగా ఉందని నివేదికలో పేర్కొన్నారు. ఉపాధి హామీ, విద్యాహక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ వంటి కార్యక్రమాలు మానవాభివృద్ధి ప్రగతికి కొంత వరకు పని చేశాయని చెప్పవచ్చు. కాగా సమాజంలో ఆర్థిక అసమానతలు, లింగ వివక్ష ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో శత కోటీశ్వరుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోందని ఫోర్బ్స్ సహా పలు అంతర్జాతీయ సంస్థలు ఎప్పటికప్పుడు వెల్లడిస్తూనే ఉన్నాయి. వాటికి అభిముఖంగా దిగజారుతున్న పేదరికం వృద్ధి, ప్రజల కొనుగోలు శక్తి తరుగుదల, పారిశ్రామిక మందగమనం, ఉపాధి అవకాశాల తగ్గుదల, పోషకాహార లోపం, పాఠశాలల్లో డ్రాపవుట్స్, బాలకార్మిక సమస్యలు పీడిస్తున్నాయి. ప్రపంచ ఆకలి సూచిలో ఇండియా స్థానం చిట్టచివరిలో ఊగిసలాట అసమానతల తీవ్రతకు ప్రతిరూపం. 2023–24లో మహిళా కార్మిక శక్తి భాగస్వామ్యం 41.71 శాతానికి పెరిగిందని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సర్వేలో ఉటంకించబడింది. మహిళాశక్తి సద్వినియోగం కావాలంటే మహిళలు ఉద్యోగాల్లో చేరే వాతావరణం నెలకొల్పబడాలి. వారు తమ ఉద్యోగాలను నిలుపుకునే అవకాశాలు సృష్టించబడాలి. ప్రస్తుతం ఆ పరిస్థితులు తక్కువేనన్నది నిపుణుల మాట. రాజకీయ భాగస్వామ్యంలో మహిళల వెనుకబాటు కొనసాగుతోంది. చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఎప్పటికి సాకారమవుతాయో తెలియకుండా ఉంది. ఈ పరిస్థితుల్లో మార్పు రాకుండా మానవాభివృద్ధి పెరగదన్నది కఠోర నిజం. ఆదాయ, లింగ అసమానతలు భారతదేశ మానవాభివృద్ధి ప్రగతిని 30.7 శాతం తగ్గించాయి. ఎ.ఐ., అభివృద్ధి పరిమితులపై మానవాభివృద్ధి ఆధారపడి ఉంది. ఎ.ఐ. విషయంలో 2019లో సున్నా స్థానంలో ఉన్న ఇండియా పరిశోధకులను నిలుపుకుంది. అభివృద్ధి వైపు అడుగులేస్తోంది. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, ప్రజా సేవల డెలివరీలో ఎ.ఐ.ని ఉపయోగించాలి. కానీ ఎ.ఐ. ఇప్పటికే నెలకొని ఉన్న అసమానతలను తీవ్రతరం చేసే ప్రమాదాన్ని నివారించే సరైన విధానం, రక్షణ చర్యలు అత్యవసరం. యుఎన్‌డిపి నివేదిక సారాంశం ఇదే!

# సిరియాలో తిరిగి ఇళ్లకు చేరుతున్న ప్రజలు

## స్వస్థలాలకు పది లక్షల మంది : ఐరాస

**న్యూయార్క్ ప్రజా స్వేచ్ఛ మే 10**

నిత్యం బాంబు పేలుళ్లు, దాడులతో సతమతమౌతున్న సిరియాలో ప్రజలు ఒక చోటు నుంచి మరొక చోటుకు వలస వెళ్లడం పరిపాటి. దీనికి తోడు బాంబులు, ఇతర పేలుడు పదార్థాలు, యుద్ధ పరికరాల తయారీ కర్మాగారాలు (ఆర్డినెన్స), మైనింగ్ కోసం వినియోగించే పేలుడు సామగ్రి కారణంగా సిరియా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు. దీంతో ప్రాణ రక్షణ కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం, పరిస్థితి సానుకూలంగా



ఉన్నప్పుడు తిరిగి ఇళ్లకు చేరడం అక్కడ నిత్యకృతమైందని ఐక్యరాజ్యసమితికి చెందిన కోఆర్డినేషన్ ఆఫ్ హ్యూమన్ అఫైర్స్ (ఒసిహెచ్‌ఎ ఒచా) అధికారులు తెలిపారు. గత ఏడాది నవంబరు నుంచి 6.7 లక్షల మంది ఇలా స్వస్థలాలు వీడి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని చెప్పారు. అయితే మరో పది లక్షల మంది ఇతరులు తమ స్వస్థలాలకు తిరుగుముఖం పట్టారని పేర్కొన్నారు. పేలుళ్ల, వాటి దుష్ప్రభావాల కారణంగా గతేడాది డిసెంబర్ 8 నుండి 367 మంది చనిపోయారని, మరో 542 మంది గాయపడ్డారని తెలిపారు. బాధితుల్లో మూడింట ఒక వంతు చిన్నారులే కావడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. రక్షిత ప్రాంతాలుగా భావించి తాత్కాలిక ఆవాసాలు ఏర్పాటు చేసుకున్న చోట్ల మానవతా సాయం అవసరం చాలా ఎక్కువ ఉందని ఐరాస అధికారులు తెలిపారు.

# సైన్యానికి 7.5 లక్షల ట్రక్కులు అందించేందుకు ముందుకు వచ్చిన ఏఐఎంటీసీ...






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**ప్రజా స్వేచ్ఛ....**
పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత్ తమ వంతుగా సైన్యానికి సాయం చేసేందుకు ముందుకు వచ్చిన ఏఐఎంటీసీ మధ్యప్రదేశ్ రాష్ట్ర శాఖకార్గిల్ వార్ సమయంలో వెయ్యి ట్రక్కులు సైన్యానికి అప్పగించిన ఏఐటీఎంసీ పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌కు ధీటుగా సమాధానమిచ్చింది. పాక్ ఉగ్రస్థావరాలపై దాడి చేసి వంద మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చింది. ఈ క్రమంలో భారత సైన్యానికి తమవంతు సాయం చేయడానికి మధ్యప్రదేశ్‌కు చెందిన ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కాంగ్రెస్ (ఏఐఎంటీసీ) ముందుకు వచ్చింది. ఏఐటీఎంసీ రాష్ట్ర అధ్యక్షుడు సీఎల్ ముకాతి మీడియాతో మాట్లాడుతూ.. మధ్యప్రదేశ్‌లో రిజిస్టర్ అయిన దాదాపు 7.5 లక్షల ట్రక్కులను భారత సైన్యానికి అందిస్తామని తెలిపారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయానికి (పీఎంఓ) లేఖ రాసినట్లు ఆయన వెల్లడించారు. ఇటువంటి ఉద్రిక్త పరిస్థితుల్లో రిజిస్టర్ చేసిన ట్రక్కులను (వాహనాలను) ఉచితంగా సైన్యానికి అందించేందుకు సిద్ధంగా ఉంచామని తెలిపారు. సరిహద్దు ప్రాంతాల్లో మన సైన్యం ప్రదర్శించే ధైర్య సాహసాల వల్లే ప్రజలు సురక్షితంగా ఉంటున్నారని ఆయన అన్నారు. 1999 కార్గిల్ యుద్ధ సమయంలో కూడా సుమారు వెయ్యి ట్రక్కులను ఆర్మీ కంటోన్మెంట్‌కు అప్పగించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.


# పాకిస్త్తాన్ ఉగ్రవాద కుట్రలను తిప్పికొట్టాలి

**యుద్ధంలో మరణించిన వీర జవాన్లకు ప్రజలకు నివాళులు... మాజీ ఎమ్మెల్యే జూలకంటి**




**మిర్యాలగూడ ,ప్రజా స్వేచ్ఛ**
మతతత్వ ఉగ్రవాద కుట్రలను తిప్పికొట్టాలని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండో-పాక్ యుద్ధం వల్ల ఇరుదేశాలకు నష్టం వాటిల్లుతుందని యుద్ధాన్ని నివారించేందకు శాంతి చర్చలకోసం అంతర్జాతీయ సమాజం, కదలాలని కోరారు. ఉగ్రవాదులు విచక్షణరహితంగా కాల్పులు జరిపి 28 మంది అమాయక టూరిస్టులను హత్యచేయడం భారతీయులందరిని కలిచివేసిందని, ఇది దుర్మార్గ చర్య అన్నారు. అందుకు పాకిస్థాన్ కనీస పశ్చాతపం ప్రకటించకపోవడం కాల్పుల ఘటనకు బాధ్యులైన ఉగ్రవాదులను ఇండియాకు అప్పగిస్తామని చెప్పక పోవడంతో భారత్ అనివార్యంగా చర్యలకు దిగిందన్నారు. రెండు దేశాల మధ్య యుద్ధంతో ఆస్తినష్టం, ప్రాణ నష్టం సంభవించే అవకాశం వుందని దీనిని నివారించేందుకు ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలన్నారు. యుద్ధ సమయంలో దేశంలో మత విద్వేశాలు రగిలించేందుకు కొన్ని శక్తులు ప్రయత్నాలు చేసే అవకాశం వుందని ఇలాంటి ఘటనల పట్ల అప్రమత్తంగా వుండి ఐక్యతతో మతతత్వ, ఉగ్రవాద కుట్రలను తిప్పికొట్టాలన్నారు. యుద్ధంలో మరణించిన వీర జవాన్లకు, ప్రజలకు నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. యుద్ధం కారణంగా దేశంలో పౌరులకు, ఆస్తులకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. శాంతి చర్చలు చేసి యుద్ధాన్ని నివారించాలని సిపిఎం పార్టీ ఆకాంకిస్తోందని అన్నారు ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రవి నాయక్, డా. మల్లు గౌతంరెడ్డి,జిల్లా నాయకులు, పాదూరి శశిధర్ రెడ్డి, రేమిడల పరుశు రాములు, ఎండి అంజాద్, తిరుపతి రాంమూర్తి పాదూరి గోవర్తనా, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజన సంఘం జెండాను ఆవిష్కరించి రామచందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆదివాసి గిరిజన సంఘం





**-ఆదివాసి నాయక పోడ్ హక్కులను సాధించుకోవాలి**

**-ఆదివాసీ నాయక పోడు హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు మారినేని భూమేష్**

**జన్నారం, ప్రజా స్వేచ్ఛ**
ఆదివాసి నాయక పోడు హక్కులను సాధించుకోవాలని అందుకోసం నాయకపోడు కులస్తులంతా ఐక్యంగా ఉండి పోరాటం చేయాలని, ఆదివాసి నాయక పోడు హక్కుల పరిరక్షణ కమిటీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మారినేని భూమేష్ అన్నారు. శనివారం, ఆదివాసి హక్కుల సాధన కోసం పోరాటం చేసి అసువులు బాసిన మద్ది రామచందర్ 25వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. దండేపల్లి మండలంలోని తాళ్లపేట గ్రామంలో ఉన్న కొమరం భీం తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి జన్నారం మండలంలోని తిమ్మాపూర్ ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన ఆదివాసి గిరిజన సంఘం జెండాను ఆవిష్కరించి అక్కడ ఏర్పాటు చేసిన మద్ది రామచందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడారు. మద్ది రామచందర్ నాయకపోడు కులస్తుల కోసం వారి జీవితాన్ని త్యాగం చేశాడన్నారు. నాయకపోడు కులానికి అతను చేసిన సేవలు ఎనలేనివి అన్నారు. ఆదివాసీలంతా ఐక్యంగా ఉండి పోరాటం చేస్తేనే తమ హక్కులను సాధించుకోవచ్చు అన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న మాట్లాడుతూ, ఆదివాసీ నాయకపోడు యువత, ప్రతి ఒక్కరు చదువుకోవాలన్నారు. చదువుతోనే సమాజంలో గౌరవం లభిస్తుంది అన్నారు. కొమరం భీమ్, మద్ది రామచందర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకపోడు హక్కుల పరిరక్షణ సంఘం ప్రధాన కార్యదర్శి భీమిని సంజీవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆరే దుబ్బారాజం, సాదం బాపన్న సాధం చిన్నన్న జితేందర్, యూత్ అధ్యక్షులు ఆసునూరు వెంకయ్య యూత్ ప్రధాన కార్యదర్శి పిట్టల పోషన్న దండేపల్లి మండల ప్రధాన కార్యదర్శి తాట్రా అర్జున్, బట్టు రాజన్న ఆరె రాజశేఖర్, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ఆదివాసి నాయకపోడు సంఘ నాయకులు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్ పీడీల సమస్యలు పరిష్కరించండి

**ప్రభుత్వ సలహాదారు వేం.నరేందర్ రెడ్డిని కలిసి విన్నవించిన సంఘం ప్రతినిధులు**

**సానుకూలంగా స్పందించినట్లు వెల్లడి**

**త్వరలో సమస్య పరిష్కతీస్తామని హామీ..!**



**చేవెళ్ల ,ప్రజా స్వేచ్ఛ**
మోడల్ స్కూల్ పీడీల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని శనివారం మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్లు కలిసి వినతి పత్రం అందజేశారు.రాష్ట్రఅధ్యక్షులు ఆంజనేయులు అధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారును కలిసి మోడల్ స్కూల్ లో ఫిజికల్ డైరెక్టర్లు గా పన్నెండు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నపటికి ఉద్యోగ భద్రత లేదని మొరపెట్టుకున్నారు. సకాలంలో వేతనాలు అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 254 జీవో ప్రకారం న్యాయం చేయాలని ఆయనను కోరారు. వారి సమస్యలను విన్న ఆయన సానుకూలంగా స్పందించి అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు ఫిజికల్ డైరెక్టర్ల బృందం తెలిపింది. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు శ్రీను నాయక్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు యస్.గోపాల్ మాతృమూర్తికి నివాళులర్పించిన

**టిఎస్ఎస్ సీసీడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చేర్మెన్ వై..నరోత్తం**






**జహీరాబాద్ ,ప్రజా స్వేచ్ఛ**
మొగుడంపల్లి మండలం బిఆర్ఎస్ నాయకులు యస్.గోపాల్ మాతృమూర్తి ఈ రోజు మరణించిన విషయం తెలిసి టిఎస్ఎస్ సీసీడీసీ (ఎస్సి కార్పొరేషన్)మాజీ చేర్మెన్ వై.నరోత్తం శనివారం రోజు గ్రామానికి వెళ్లి పార్టీవ దేహాన్ని సందర్శించి పులమాలలు వేసి నివాళులర్పించి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టి.రాములు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్సూద్, మాణిక్ ప్రభు గౌడ్,కే.కిష్టయ్య, విఠల్,చెంగల్ జైపాల్, యస్.వెంకట్, రాములు,జి. మల్లేశం,తదితరులు ఉన్నారు

## నూతన వధూవరులు మధుకర్- మానసలను ఆశీర్వదించిన.

**మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.**



**నల్లబెల్లి, ప్రజా స్వేచ్ఛ**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నందిగామ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య సీతారాం- కమల కుమారుడు మధుకర్- మానస ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు.సుఖినే రాజేశ్వరరావు , మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కందికొండ రాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు గండు శ్రీధర్ యాదవ్, సీనియర్ నాయకులు కొల్లూరి శంకర్ రావు. వైనాలా రవి. హింగే లింగమూర్తి . ఇంగోలి విజేందర్. గుగులోతు రఘు. ఇస్లావత్ గణేష్. మేడిపల్లి సదయ్య . తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి సెల్యూట్ చేస్తున్నా

**-సి.పెంటన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దమండడి**



**ప్రజా స్వేచ్ఛ మే 10 పెద్దమండడి ప్రతినిధి**

కాశ్మీర్ లోయలో అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను మట్టి కరిపించి, ఉగ్రవాద శిబిరాలను నేలమట్టం చేసిన భారత సైన్యానికి ఒక భారతీయుడుగా సెల్యూట్ చేస్తున్నానని పెద్దమండడి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఓకే లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు అనేక సంవత్సరాలుగా స్తావరాలను ఏర్పాటు చేసుకొని కాశ్మీర్ లోయలో అలజడలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. భారత సైన్యం ఎంతో ధైర్య సాహసాలను ప్రదర్శించి ఉగ్రవాద శిబిరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించడం అభినందనీయమన్నారు. పాకిస్తాన్ నుండి వచ్చే ఎలాంటి చర్యలకైనా ఎదుర్కొనే శక్తి భారత సైన్యానికి ఉందని, భారత్ సైన్యం ముందు పాకిస్తాన్ ఆటలు సాగవు అని ఎద్దేవా చేశారు. పహాల్గం దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుందని,పాకిస్తాన్ ఉగ్రవాద స్తావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరిట భారత సైనికులు వైమానిక దాడులు నిర్వహించి విజయం సాధించడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ సమయంలో దేశం మొత్తం సైన్యానికి అండగా నిలవాలని, ప్రతి ఒక్కరు పార్టీల కతీతంగా మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని పెద్దమండడి కాంగ్రెస్ పార్టీ పెద్దమండడి మండల అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

**-హాజరైన పలువురు నేతలు**



**ప్రజా స్వేచ్ఛ మే 10 శేరిలింగంపల్లి ప్రతినిధి**

బిజేపి రాష్ట్ర ఓబిసి మోర్చ కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గల హాఫిజ్ పేట్ లోని అయన నివాసంలో బిజెపి శ్రేణులు, అభిమానులు, స్నేహితులు, బంధువుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్, బిజేపి రంగారెడ్డి అర్బన్ జిల్లా ఓబిసి మోర్చ ప్రధానకార్యదర్శి సూర్ణ శ్రీశైలం కురుమ, శేరిలింగంపల్లి మండల మరియు నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు. మాదాపూర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్ ల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, పార్నంది మాణిక్యరావు, విజయేందర్ సింగ్, కిష్టాపురం ప్రభాకర్, పత్తి భాషా శివ, వరప్రసాద్, డేవిడ్, సురేష్ ముదిరాజ్, నాయిని రత్నకుమార్, మహేష్, చోటారాం, జంగయ్య, సురేష్ కుమార్, ప్రేమారం, బి సురేష్, పప్పియ రామ్, లకాన్, భూమారం రాకేష్ కుమార్, ప్రకాష్ కుమార్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రౌన్ బియర్ బేకర్స్ ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




**ప్రజా స్వేచ్ఛ మే 10 శేరి లింగంపల్లి ప్రతినిధి )**

శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ లోగల నల్లగండ్ల మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "బ్రౌన్ బియర్ బేకర్స్" ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...నాణ్యతతో కూడిన బేకరీ ఐటమ్స్ ను వినియోగదారులకు అందిస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండ విజయ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, బేకరీ యాజమానులు విజయ్ రెడ్డి మరియు విజయందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రవీందర్ గౌడ్, సతీష్, మల్లేష్ యాదవ్, విజయ్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 12 నుండి రాజీవ్ యువవికాస్ బ్యాంకు ఇంటర్వ్యూ లు

**కల్వకుర్తి, ప్రజా స్వేచ్ఛ మే 10**

కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో రాజీవ్ యువ వికాసం కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం 12 వ తేదీ నుంచి బ్యాంకు ల వారీగా ఇంటర్వ్యూ లు ఉంటాయని మహమ్మద్ షేక్ తెలిపారు. లబ్ధిదారులకు మున్సిపల్ కార్యాలయం నుండి ఫోన్ ద్వారా సమాచారం అందించ బడుతుందని తెలియజేశారు.

# యుద్ధానికి బ్రేక్

- -కాల్పుల విరమణ
- - భారత్, పాక్ అంగీకారం
- - ఇరుదేశాల డీజీఎంఓ స్థాయి చర్చల్లో రాజీ విక్రమ్ మిస్రీ
- - అమెరికా మధ్యవర్తిత్వంతో శాంతి : ట్రంప్
- - ఉగ్రవాదంపై రాజీపడం : కేంద్రమంత్రి జైశంకర్





**గత కొన్ని రోజులుగా భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. భారత్-పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు. కాల్పుల విరమణ ప్రకటించిన స్వల్పవ్యవధిలోనే పాక్ క్షిపణులతో జమ్మూకాశ్మీర్‌పై విరుచుకుపడింది. దీంతో భారత సైన్యం అప్రమత్తమైంది. సరిహద్దుల్లో బ్లాక్ అవుట్ ప్రకటించింది.**

**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ మే 10**

భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో.. భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. "మధ్యాహ్నం 3.35 గంటలకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్తాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది.
భూ, గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారు" అని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడించారు.

ఉగ్రవాదంపై రాజీపడం: జైశంకర్

ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణపై విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాల్పుల విరమణ, సైనిక చర్యలను నిలిపివేయడంపై భారత్, పాక్ ఈ రోజు ఓ అవగాహనకు వచ్చాయన్నారు. ఉగ్రవాదం విషయంలో మాత్రం భారత్ తన రాజీలేని వైఖరిని కొనసాగిస్తుందని పేర్కొన్నారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**పాక్ కాల్పుల్లో ఐదుగురు మృతి**
**జమ్మూకాశ్మీర్ సీనియర్ అధికారి సహా**
**సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు**
**తిప్పికొట్టిన భారత దళాలు**

తాను ప్రయోగిస్తున్న డ్రోన్లు, క్షిపణులను భారతదళాలు సమర్థవంతంగా నేలకూలుస్తుండడంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో పాకిస్తాన్ సరిహద్దు వెంబడి భారీ కాల్పులకు తెగబడుతోంది. శనివారం ఉదయం జమ్మూకాశ్మీర్‌లోని రాజౌరిలో పాక్ దళాలు శతఘ్నులతో జరిపిన కాల్పులలో ఐదుగురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో జమ్మూకాశ్మీర్‌కు చెందిన సీనియర్ అధికారి కూడా ఉన్నారు. భారతదళాల వైమానిక దాడులకు ప్రతిగా పాకిస్తాన్ శుక్రవారం రాత్రంతా సరిహద్దు ప్రాంతాలపై కాల్పులు జరుపుతూనే ఉంది. పాకిస్తాన్ సైనికులు పేల్చిన తుపాకీ గుండు ఒకటి రాజౌరి అడిషనల్ డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ కమిషనర్ రాజ్‌కుమార్ థాపా (55) నివాసంలో పడింది. ఈ దాడిలో ఆయన తీవ్రంగా గాయపడి చనిపోయారు. థాపా జమ్మూ ప్రభుత్వ వైద్య కళాశాల నుంచి 1989లో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. జమ్మూ శివారులోని రారుపూర్ ప్రాంతంలో జకీర్ హుస్సేన్ అనే వ్యక్తి ఇంటిపై కూడా ఓ తుపాకీ గుండు పడింది. ఈ ఘటనలో ఆయన కన్నుమూయగా కుటుంబ సభ్యులు గాయపడ్డారు. పాక్ దళాల కాల్పులలో ఖేరీ జట్టాన్‌కు చెందిన అశోక్ కుమార్, ఆయన ముగ్గురు బంధువులు కూడా గాయాలపాలయ్యారు. దీంతో వారు సురక్షిత ప్రాంతానికి తరలిపోయారు. తాజా ఘటనలతో జమ్మూ ప్రాంతంలో పాక్ కాల్పులు, డ్రోన్-క్షిపణి దాడులలో మరణించిన వారి సంఖ్య ఐదుకు చేరింది. వీరిలో రాజౌరి పట్టణంలో ఉంటున్న ఇద్దరు బీహారీలు, పూంచ్‌లోని మెంధార్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ కూడా ఉన్నారు. తాజా ఘటనపై జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. థాపా శుక్రవారం ఉప ముఖ్యమంత్రి సురీందర్ కుమార్ చౌదరితో కలిసి జిల్లాలో పర్యటించారని గుర్తు చేసుకున్నారు. తన అధ్యక్షతన జరిగిన ఆన్‌లైన్ సమావేశానికి కూడా థాపా హాజరయ్యారని చెప్పారు. 'రాజౌరి నుండి విషాదకరమైన వార్త అందింది. జమ్మూకాశ్మీర్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులకు చెందిన ఓ అంకితభావం కలిగిన అధికారిని కోల్పోయారు. దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేయడానికి మాటలు రావడం లేదు' అని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇండ్ల నుంచి బయటికి రావద్దని ఆయన ప్రజలను కోరారు. వదంతులు నమ్మవద్దని, నిరాధారమైన కథనాలను వ్యాప్తి చేయవద్దని సూచించారు.


# అందంగా, ఆహ్లాదంగా మిస్‌వరల్డ్ పోటీలు

- - ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- - ర్యాంపుపై అలరించిన పోటీదారులు
- -కట్టిపడేసిన సంస్కృతి, సంప్రదాయ నృత్య వేడుకలు
- -సైనికుల ధైర్య సాహసాలకు సెల్యూట్



**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ మే 10**

డార్విన్ జీవ పరిణామక్రమాన్ని అనుసరిస్తూ అంతర్జాతీయ మహిళా అందాల పోటీలు గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అందెశ్రీ రచించిన జయజయహే తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆహూతులు, వివిధ దేశాల నుంచి వచ్చిన కంటెస్టెంట్‌లు ఆ గీతం అయిపోయేవరకు గౌరవ సూచకంగా లేచి నిలబడ్డారు. కండ్లు చెదిరే విద్యుత్‌కాంతులు, లయబద్ధమైన సంగీతం మధ్య తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆ వేదికపై కళారూపాలను ప్రదర్శించారు. ఒగ్గుడోలు, లంబాడా, గుస్సాడి, కొమ్ము కోయ కళాకారులతో పాటు 250 మంది పేరిణి నృత్య కళాకారుల అభినయాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. అనంతరం పోటీల్లో పాల్గొంటున్న వివిధ దేశాల మహిళా ప్రతినిధులు తమ దేశాల సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేస్తూ ర్యాంప్‌పైకి వచ్చారు. కరేబియన్ లాటిన్ అమెరికా, ఆఫ్రికా ఖండం నుంచి అంగోలా, యూరప్ ఖండం నుంచి అల్బేనియా దేశాలకు చెందిన పోటీదారులు తొలి మూడు వరుసల్లో ర్యాంప్‌పైకి వచ్చారు. అనంతరం ఇతర దేశాల పోటీదారులు ర్యాంప్‌పై తమదేశాలకు చెందిన ఆహార్యాలు, సంప్రదాయాలను గుర్తుచేస్తూ, ప్రదర్శనలు ఇచ్చారు. ప్రారంభవేడుకలకు ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. సభికులకు అభివందనం చేశారు. ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్ స్వాగతోపన్యాసం చేశారు. ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిష్టినా ఆతిధ్య రాష్ట్రం తెలంగాణకు అభినందనలు తెలిపారు. అంతకుముందు సరిహద్దుల్లో దేశంకోసం పోరాడుతున్న సైనికుల ధైర్య సాహసాలకు సెల్యూట్ చేస్తున్నట్టు నిర్వాహకులు ప్రకటించారు. ప్రపంచ శాంతి, ఐక్యతకు ఈ పోటీలు దోహదం చేస్తాయని తెలిపారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి 72వ మిస్ వరల్డ్ పోటీలను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లే, మిస్ వరల్డ్ క్రిష్టినా, తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు వేదికపై ఆశీనులయ్యారు. పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కుటుంబసభ్యులతో ఈ వేడుకను వీక్షించేందుకు వచ్చారు. జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థల కోసం వేదిక వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ర్యాంపు పైకి చివరగా మిస్ ఇండియా నందిని గుప్తా వచ్చారు ఆమెను చూడగానే సభికులు హర్షధ్వానాలు పలికారు. మిస్ నేపాలీ కాంటెస్టెంట్ చీరకట్టుతో ర్యాంప్‌పైకి రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 110 దేశాలకు చెందిన కంటెస్టెంట్లు తమ దేశాల జాతీయ పతాకాలతో ఒకేసారి వేదికపైకి వచ్చారు. మిస్ ఇండియా నందిని గుప్తా త్రివర్ణ పతాకాన్ని చేతబట్టి, చివరిగా వేదికపైకి వచ్చారు. అత్యంత వైభవోపేతంగా, ఆహ్లాద వాతావరణంలో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఆదివారం నుంచి వేర్వేరు వేదికలపై కంటెస్టెంట్లు పోటీల్లో పాల్గొంటారు. మిస్ వరల్డ్ పోటీలు జరుగుతున్న స్టేడియం వద్ద పోలీసులు మూడంచల భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆ మార్గంలో ట్రాఫిక్‌ను దారిమళ్ళించారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## మద్యం వద్దు, ఆరోగ్యం ముద్దు
## వినూత్న ప్రచారం... యువతకు సందేశం






**తిరుమలాయపాలెం/ ప్రజా స్వేచ్ఛ మే 10**
మద్యం వద్దు ఆరోగ్యం ముద్దు అంటూ సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ వినూత్న ప్రచారం నిర్వహించారు మండల పరిధిలోని పిండిప్రోలు వారాంతపు సంతలో మాదకద్రవ్యాలపై శనివారం ఫ్లెక్సీలో కరపత్రాలతో యువత మేలుకో డ్రగ్స్ ను తరిమేద్దాం విజయం సాధిద్దామని కోరుతూ రద్దీ ప్రాంతాల్లో మైక్ లో ప్రచారం నిర్వహించారు యువతను సన్మార్గంలో నడిపించేందుకు తన వంతు గా జాతర జరిగే సంతాలలో ఆయా ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ తాత రవీందర్ సొంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సామాజిక సేవకుడు డా.కాయితి శంకర్ కు ఘనంగా సన్మానం

**జగిత్యాల రూరల్, ప్రజా స్వేచ్ఛ మే 10**
సామాజిక సేవా విభాగంలో డాక్టరేట్ అవార్డును టొలాసా మెక్సికో (అమెరికా) యూనివర్సిటీ కాయితి శంకర్ కు ఏప్రిల్ 27న మహారాష్ట్ర నాసిక్ లో గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానం చేయగా జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామ అంబేద్కర్ మాల సంఘం ఆధ్వర్యంలో శనివారం డా.కాయితి శంకర్ ను మాల సంఘ భవనంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ కాయితి శంకర్ మాట్లాడుతూ సమాజంలో తాను చేసిన సేవలను గుర్తించి అవార్డు ప్రదానం చేశారని తెలిపారు. తాను నిరంతరం పేద ప్రజల పక్షాన నిలబడి పోరుటాలు చేశానని తెలిపారు.నేటికీ సమాజంలోని పేద ప్రజలకు రాజ్యాంగ ఫలాలు




అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం అమలులో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.సమాజంలో అసమానతలు కులవివక్ష అంటరానితనం నిర్మూలనకు అందరూ కృషి చేయాలని కోరారు భారత రాజ్యాంగం ప్రకారం సమాజంలో ప్రజలు అందరూ సమానమే అని తెలిపారు.తనను గౌరవించి సత్కరించిన వెల్దుర్తి గ్రామ అంబేద్కర్ మాల సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏదైనా సమస్యలు వచ్చినపుడు వారి వెంట ఎళ్ళవేలలా ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ ఎస్ డి జిల్లా కార్యదర్శి మెట్టు దాస్,పొట్ట రాజలింగం మాల సంఘం అధ్యక్షులు కండ్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు దమ్మ నారాయణ, ప్రధాన కార్యదర్శి పల్లె రవి , సభ్యులు ముద్దమల్ల లక్ష్మి రాజం కండ్ల చంద్రయ్య దమ్మ ముత్తయ్య, నర్సయ్య, కండ్ల గణేష్ ,కొడిపెల్లి విష్ణు వర్ధన్, కండ్ల కళ్యాణ్ ,పసుల చందు ,కొడిపెల్లి స్వప్న ,అంజవ్వ ,అమ్మవ్వ, లచ్చవ్వ, మల్లవ్వ ,రాజవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వాణి దినపత్రిక ఎడిటర్ జె. సంపత్ కు సన్మానం






**-ఎల్ జి గార్డెన్స్ లో తెలంగాణ వాణి జగిత్యాల జిల్లా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం**
**-పాల్గొన్న జగిత్యాల సీనియర్ జర్నలిస్ట్ లు**

**జగిత్యాల, ప్రజా స్వేచ్ఛ మే 10**
తెలంగాణ వాణి దినపత్రిక ఎడిటర్ జేరిపోతుల సంపత్ కు శనివారం జగిత్యాల జిల్లా జర్నలిస్ట్ నాయకులు పలువురు ఘనంగా సన్మానించారు.తెలంగాణ వాణి దినపత్రిక ఉమ్మడి జగిత్యాల జిల్లా పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళనం శనివారం జగిత్యాల పట్టణంలోని ఎల్ జి గార్డెన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జగిత్యాలకు చెందిన పలువురు సీనియర్ పాత్రికేయులు హాజరై సంపత్ కు జ్ఞాపికను అందించి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ తెలంగాణ వాణి దినపత్రిక యాజమాన్యం నిబద్ధతతో ఉంటూ నిజాయితీగా, నిర్భయంగా వార్త కథనాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.చిన్న పత్రికల మనగడ ప్రశ్నార్థకమవుతున్న తరుణంలో తాను నమ్మిన సిద్ధాంతాలతో ఎడిటర్ సంపత్ పత్రికను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ వాణి దినపత్రిక ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన పాత్రికేయులకు సీనియర్ జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వాణి దినపత్రిక జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కదలి మోహన్ రావు , తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డి. సంజీవరాజు,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎన్ జయపాల్, కోశాధికారి యం.శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఆముద లింగారెడ్డి, తెలంగాణ వాణి దినపత్రిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా పాత్రికేయులు పాల్గొన్నారు.

# మే 12 బుద్ధ జయంతి సభను జయప్రదం చేయండి



**ఖమ్మం ప్రజా స్వేచ్ఛ మే 10**
ఖానాపురం హవేలీ టీ వి.రాజు అధ్యక్షతన పూలే అంబేద్కర్ అధ్యయన వేదికలో మే 12న నేలకొండపల్లిలోని బౌద్ధ స్తూపం నందు బౌద్ధ జయంతిని జరపాలని సమావేశం పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు పాల్వంచ రామారావు మాట్లాడుతూ ఖమ్మం పట్టణమునందు బౌద్ధ స్తూపం ఉండటం అనేది ఖమ్మం జిల్లాకే గొప్ప చరిత్ర అని ఆ చరిత్రను ఈ ప్రాంత ప్రజలకు తెలియపరచటంలో ఈ జిల్లా అధికార రాజకీయ యంత్రాంగం ఫెయిల్ అయిందని. ఇకనైనా నేలకొండపల్లిలోని బౌద్ధ స్థూపాన్ని టూరిస్ట్ ప్లేస్ గా తీర్చిదిద్దాలని తద్వారా ప్రజలకు బుద్ధున్ని చరిత్ర తెలుస్తుందని అన్నారు. బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పొడకండి రాంబాబు మాట్లాడుతూ బుద్ధుడు అష్టంగా మార్గాన్ని ఈ దేశం విస్మరించబట్టే బుద్ధుడి జ్ఞానాన్ని ప్రజలకు అందించకపోబట్టే ఇంకా ఈ దేశంలో అసమానతలు కొనసాగుతున్నాయని ఈ దేశంలో పుట్టిన బుద్ధుణ్ణి ఈ దేశం నుండి తరిమి కొట్టడం వల్లనే ఈ దేశంలో హింస కొనసాగుతుందని అన్నారు. బుద్ధుడిని అడుగుజాడల్లో నడిచే దేశాలు శాంతిని కోరుకుంటున్నాయని అన్నారు. ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని నెలకొండపల్లిలో బౌద్ధ స్తూపాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ నాయకులు రామకృష్ణ, బీసీ జేఏసీ నాయకులు చిట్టోజు రమేష్, జి కోటేశ్వరరావు, ఎలగందుల రాధాకృష్ణ తదిరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ వాతావరణం కలిగి ఉండాలి

**మాజీ ఎం ఎల్ సి అలుగుబెల్లి నర్సిరెడ్డి**







**నల్లగొండ ప్రజా స్వేచ్ఛ మే 10**
టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్, తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో కమ్యూనికేషన్ ఇంగ్లీష్ పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ పౌర స్పందన వేదిక (TPSV) రాష్ట్ర అధ్యక్షులు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2021-2022 విద్యా సంవత్సరం నుండి ఆంగ్ల మాధ్యమం ప్రారంభించడమైనది. కానీ ఈ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పరిస్థితులు కనిపించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేసినట్లు తెలంగాణ విద్యా కమిషన్ లో పేర్కొన్నది. దీనిని అధిగమించుటకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆంగ్లంలో సులభంగా మాట్లాడడం, బోధించుటకు ఈ శిక్షణా కార్యక్రమం ఉపయోగపడుతుందని, ఈ కార్యక్రమాన్ని చేపట్టిన టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీని అభినందించారు. హైదరాబాదు నుండి వచ్చిన కమ్యూనికేటివ్ ఇంగ్లీష్ బోధకులు బి.కె.రెడ్డి మాట్లాడుతూ ఎం ఎస్ సి (మైండ్ టాక్, సెల్ఫ్ టాక్, క్రాస్ టాక్) పద్ధతి ద్వారా ఇంగ్లీష్ భాషలో సులభంగా మాట్లాడవచ్చని, భాషను మైండ్ కు అనుసంధానం చేయడం ద్వారా ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించవచ్చని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు పాల్వాయి అంజిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు రెడ్ల సైదులు, కార్యదర్శులు గేర నర్సింహ, రమాదేవి, నలపరాజు వెంకన్న, మధుసూదన్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలి

**-సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు.**




**కొత్తగూడెం ప్రజా స్వేచ్ఛ మే 10**
బి టి పి ఎస్. 1416టైర్స్ అసోసియేషన్ హెూండా షోరూం హీరో షోరూం, జీవి మాల్, ఆర్టీసీ పలు ప్రైవేట్ ప్రభుత్వ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని, సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు కార్మికులు పనిచేసే పని వద్ద వారితో మాట్లాడుతూ సమ్మె నోటీసులు యాజమాన్యాలకు ఇస్తూ మే 20 న కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న సీఐటీయూ సమ్మెకు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చాయి. కేంద్రంలోని బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం నిసిగ్గుగా ప్రజా వ్యతిరేకమైన విధానాలను అవలంబిస్తున్నది ప్రజలను మతముస్కులో ముంచి ప్రజలపై అధిక బారాలు మోపుతున్నదని విమర్శించారు. కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాచి పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడలను తీసుకొచ్చిందని వెంటనే లేబర్ కోడులను విరమించుకోవాలని లేనిచో ప్రభుత్వము ఈరోజు దేశంలో తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, ఈ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేస్తున్న మే 20 సార్వత్రిక సమ్మెను పారిశ్రామిక కార్మికులు అసంఘటిత కార్మికులు రైతాంగము వ్యవసాయ కూలీలు సమస్త పేద ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హేమంత్ రావ్, బటీపీఎస్ సంఘం ఉపాధ్యక్షులు ఎగ్గడి రవి, బిక్షపతి, శ్రీను, రమేష్, లారీ అసోసియేషన్ డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సాంబయ్య, సతీష్, హెూండా హీరో షోరూం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ప్రజా స్వేచ్ఛ ప్రజా స్వేచ్ఛ మే 10**
మున్సిపాలిటీ ,ఇందిరమ్మ కాలనీ కి చెందిన కొడవల్ల.నాగమణి ఇటీవల క్యాన్సర్ కు గురై హైదరాబాద్ లోని ఏం ఎన్ జి హాస్పిటల్ నందు చికిత్స పొంది వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్,సంగయ్య,ఉపేందర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు యస్.గోపాల్ మాతృమూర్తికి నివాళులర్పించిన టిఎస్ఎస్ సీసీడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చేర్మెన్ వై..నరోత్తం




**జహీరాబాద్ ప్రజా స్వేచ్ఛ మే 10** మొగుడంపల్లి మండలం బిఆర్ఎస్ నాయకులు యస్.గోపాల్ మాతృమూర్తి ఈ రోజు మరణించిన విషయం తెలిసి టిఎస్ఎస్ సీసీడీసీ (ఎస్సి కార్పొరేషన్)మాజీ చేర్మెన్ వై.నరోత్తం గారు ఈ రోజు గ్రామానికి వెళ్లి పార్టీవ దేహాన్ని సందర్శించి పులమాలలు వేసి నివాళులర్పించి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టి.రాములు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్సూద్, మాణిక్ ప్రభు గౌడ్,కే.కిష్టయ్య, విఠల్,చెంగల్ జైపాల్, యస్.వెంకట్,రాములు,జి. మల్లేశం,తదితరులు ఉన్నారు

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

**కాంగ్రెస్ పార్టీ పట్టణఅధ్యక్షుడు ఆరేళ్ళ సైదులు**



**మునుగోడు ప్రజా స్వేచ్ఛ మే 10**
మునుగోడు మండల కేంద్రం ఒకటవ వార్డు కు చెందిన బొజ్జ సైదమ్మ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శుక్రవారం రోజున కన్నుమూశారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ళ సైదులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డిరాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి తనవంతు సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ఆసరాగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాజీ ఒకటో వార్డు మెంబర్ పందుల నరసింహ,కురుమతి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.






## దశాబ్దాల బాధకు ఇది సమాధానం

### -యుద్ధంపై జాన్వీకపూర్ పోస్ట్

పాకిస్థాన్-భారత్ యుద్ధ నేపథ్యంలో ఇండియన్ ఆర్మీపై దేశ వ్యాప్తంగా ప్రశంసలు కురుస్తూనే ఉన్నాయి. సామాన్యుడి నుంచి సెలబ్రిటీల దాకా అందరూ ఇండియన్ ఆర్మీకి మద్దతు పలుకుతున్నారు. జాన్వీకపూర్ ఇప్పటికే వరుసగా పోస్టులు పెడుతూ ఇండియన్ ఆర్మీకి మద్దతు ప్రకటిస్తోంది. తాజాగా యుద్ధ వాతావరణం గురించి సుదీర్ఘ పోస్టు పెట్టింది. 'ఇన్ని రోజులు మనం యుద్ధం రావొద్దనే కోరుకున్నాం. కానీ టెర్రరిస్టుల మన ప్రజలను చంపుతుంటే సహించేది లేదు. ఇండియా ఎన్నడూ కయ్యానికి కాలు దువ్వలేదు. ఇన్ని రోజులు మన మీద జరిగిన దాడులను తిప్పి కొడుతున్నాం. కానీ దశాబ్దాల బాధ ఇప్పుడు పెరిగింది. ఆ బాధను తీర్చుకోవడానికే ఇప్పుడు మన ఇండియన్ ఆర్మీ రంగంలోకి దిగింది. ఇది దూకుడు కాదు.. దశాబ్దాల బాధకు సమాధానం. -టె-ర్రరిస్టులు అనే వారు భూమ్మీద ఉండటానికి వీళ్లేదు. మన సైనికులు బార్డర్ దగ్గర పోరాడుతూ మనల్ని కాపాడుతున్నారు. మన దేశ సౌభ్రాతృత్వాన్ని కాపాడుతున్న సైనికులకు ఎప్పటికీ రుణపడి ఉండాలి. వాళ్ల వల్లే మనం సేఫ్ గా ఉంటు-న్నాం. ఇలాంటి -టైమ్ లో దేశమంత మన ఇండియన్ ఆర్మీకి మద్దతు నిలవాలి.

## ప్రదీప్ రంగనాథన్..

### డ్యూడ్ మూవీ


తమిళ సినీ ఇండస్ట్రీలో 'లవ్ టుడే' సినిమాతో నటుడిగా, డైరెక్టర్‌గా సంచలన ఎంట్రీ ఇచ్చిన ప్రదీప్ రంగనాథన్, 'డ్రాగన్' సినిమాతో తన సక్సెస్ జర్నీని కంటిన్యూ చేశాడు. ఈ ద్విభాషా మూవీ తమిళ, తెలుగు ఆడియన్స్‌ను ఫిదా చేస్తూ అతని ఫేమ్‌ను మరో లెవెల్‌కి తీసుకెళ్లింది. బ్యాక్ టు- బ్యాక్ హిట్స్‌తో జోష్‌లో ఉన్న ప్రదీప్, ఇప్పుడు బిగ్ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న పాన్ ఇండియా మూవీలో హీరోగా చేస్తున్నాడు. ఈ సినిమాతో కీర్తిస్వరన్ డైరెక్టర్‌గా డెబ్యూ చేయబోతున్నాడు. 'ప్రేమలు' స్టార్ మమితా బైజు ఈ సినిమాలో హీరోయిన్‌గా కనిపించనుండగా, సీనియర్ యాక్టర్ శరత్ కుమార్ ఓ కీలక రోల్‌లో నటిస్తున్నాడు. మేకర్స్ సినిమా -టైటిల్‌ను ఆఫీషియల్‌గా రివీల్ చేసి, పోస్టర్‌ను లాంచ్ చేశారు. అలాగే, రిలీజ్ డేట్ గురించి కూడా బిగ్ అనౌన్స్‌మెంట్ చేశారు. 'డ్యూడ్' అనే కూల్, యూత్‌ఫుల్ -టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రదీప్ రంగనాథన్ సీరియస్ అండ్ ఇం-టె-న్స్ లుక్‌లో దర్శనమిచ్చాడు. అతని ఫేస్‌పై గాయాలు, హ్యాండ్‌లో మంగళసూత్రం, గట్స్‌తో నిండిన ఎక్స్‌ప్రెషన్‌తో ఈ పోస్టర్ కళ్లు చెదిరేలా ఉంది. -టైటిల్, ఫస్ట్ లుక్ చూస్తే, 'డ్యూడ్' ఒక మోడర్న్ ట్విస్ట్‌తో ఫుల్ ఎంటర్-టైన్‌మెంట్ ప్యాకేజ్‌గా కనిపిస్తోంది. ఈ సినిమా 2025 దీపావళి సీజన్‌లో వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. మైత్రి మూవీ మేకర్స్ ఈ ద్విభాషా ప్రాజెక్ట్ కోసం యంగ్ అండ్ టాలెం-టె-డ్ టీ-మ్‌ను రంగంలోకి దింపింది. మ్యూజిక్ డిపార్ట్‌మెంట్‌లో రైజింగ్ స్టార్ సాయి అభ్యంకర్ లీడ్ చేస్తుండగా, సినిమాటోగ్రఫీని నికేత్ బొమ్మి హ్యాండిల్ చేస్తున్నాడు. ప్రొడక్షన్ డిజైన్‌ను లతా నాయుడు, ఎడిటింగ్‌ను బరత్ విక్రమన్ స్టీర్ చేస్తున్నారు, సినిమా విజువల్ వరల్డ్‌ను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లడానికిప్రస్తుతం షూటింగ్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతోంది. దీపావళికి ఆడియన్స్‌కు కిక్కిచ్చే ఎంటర్-టైనర్ ఇవ్వడానికి టీ-మ్ ఫుల్ స్పీడ్‌లో వర్క్ చేస్తోంది. 'డ్యూడ్' తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ లాంగ్వేజెస్‌లో రిలీజ్ కానుంది.



## మరోమారు విజయ్,రష్మికల జోడీ

విజయ్ దేవరకొండ ఈ నెలలోనే 'కింగ్డమ్' సినిమాతో సందడి చేయనున్నారు. ఆ తర్వాత ఆయన చేయనున్న సినిమాలు ఇప్పటికే ఖరారైన సంగతి తెలిసిందే. రెండు సినిమాలూ సెట్స్‌పైకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాయి. విజయ్ దేవరకొండ పుట్టినరోజుని పురస్కరించుకుని శుక్రవారం ఆయా సినిమాలకి సంబంధించిన పోస్టర్లని విడుదల చేశాయి చిత్రబృందాలు. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా మైత్రీ మూవీ మేకర్స్, టి.సిరీస్ సంస్థలు కలిసి ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్ నిర్మాతలు. ఇందులో విజయ్ సరసన రష్మిక కథానాయిక. బ్రిటిష్‌పాలన కాలం నేపథ్యంలో, 1854 - 1878 మధ్య జరిగిన చారిత్రక సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందుతోంది. త్వరలోనే చిత్రీకరణ ప్రారంభం కానుంది. విజయ్ ధ్యానముద్రలో ఉన్న లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. పాన్ ఇండియా స్థాయిలో, ఇప్పటివరకూ ఎవరూ స్పృశించని కథాంశంతో వస్తున్న ఓ శక్తిమంతమైన సినిమా ఇదని చిత్రవర్గాలు తెలిపాయి. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా, రవికిరణ్ కోలా దర్శకత్వంలోనూ ఓ సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు - శిరీష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా, పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా రూపొందుతోంది. త్వరలోనే రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభిస్తున్నట్టు-గా ప్రకటిస్తూ, లుక్‌ని విడుదల చేసింది చిత్రబృందం. భారతీయ సైన్యానికి తన వంతు బాధ్యతగా విరాళాన్ని అందజేయనున్నట్టు- తెలిపారు కథానాయకుడు విజయ్ దేవరకొండ. రానున్న కొన్ని వారాలపాటు- తన క్లాత్ బ్రాండింగ్ రౌడీ వేర్ అమ్మకాలతో వచ్చే లాభాల్లో కొంత వాటాని భారత సైన్యానికి విరాళంగా ఇవ్వనున్నట్టు- ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. మేడ్ ఇన్ ఇండియా మాత్రమే కాదు, మేడ్ ఫర్ ఇండియా కూడా అంటూ తన సామాజిక మాధ్యమాల ద్వారా ఓ పోస్ట్‌ని పంచుకున్నారు విజయ్.

## ఫర్జీ 2'కి రూ.45 కోట్లు డిమాండ్ చేస్తున్న షాహిద్ కపూర్.?



బాలీవుడ్ స్టార్ నటుడు షాహిద్ కపూర్ తన కెరీర్‌లోనే అత్యధిక పారితోషికాన్ని అందుకోబోతున్నట్లు తెలుస్తుంది. రాజ్ & డీకే దర్శకత్వంలో రాబోతున్న పాపులర్ వెబ్ సిరీస్ 'ఫర్జీ' యొక్క రెండవ సీజన్ కోసం షాహిద్ ఏకంగా ?45 కోట్ల రూపాయలు పారితోషికంగా తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది.'ఫర్జీ 2' ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుడగా.. ఈ సీజన్‌లో షాహిద్ పాత్ర కోసం నిర్మాతలు భారీ మొత్తం చెల్లించడానికి సిద్ధమయ్యారు. దీంతో షాహిద్ కపూర్ బాలీవుడ్‌లో అత్యధిక పారితోషికం తీసుకునే నటుల జాబితాలో చేరనున్నారు. సాధారణంగా షాహిద్ ఒక్కో సినిమాకు ?25 నుంచి ?30 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటారని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. కాగా, 'ఫర్జీ' మొదటి సీజన్ 2023లో విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ థ్రిల్లర్‌లో షాహిద్ కపూర్, విజయ్ సేతుపతి మధ్య సన్నివేశాలు ఉత్కంఠభరితంగా సాగాయి. ఒక కళాకారుడు డబ్బు కోసం నకిలీ నోట్లు తయారు చేయడం మొదలుపెట్టి ఎలా చిక్కుల్లో పడతాడనేది ఈ సిరీస్ కథాంశం. ఇందులో కే కే మీనన్, రాశి ఖన్నా, భువన్ అరోరా కూడా ముఖ్య పాత్రలు పోషించారు. 2023లో అత్యధికంగా వీక్షించిన వెబ్ సిరీస్‌లలో 'ఫర్జీ' ఒకటిగా నిలిచింది.

## మలాపాల్ భర్తతో ఇలా చేసింది ఏంటి ..



తాజాగా జరిగిన జేఎఫ్ డబ్ల్యూ మూవీ అవార్డ్ వేడుకలో హీరోయిన్ అమలాపాల్ ఉత్తమ నటిగా(క్రిటిక్స్) అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగత్ దేశాయ్‌తో తన ప్రేమ, పెళ్లి ఎలా జరిగిందనే విషయాల్ని తెలిపింది. "జగత్-నేను గోవాలో కలిశాం. అతడు గుజరాతీ కానీ గోవాలో సెటిలయ్యారు. నాది కేరళ అని చెప్పాను. అతడు దక్షిణాది సినిమాలు చూడడు. దీంతో నేను నటి అనే విషయాన్ని చెప్పలేదు. తర్వాత కొన్నాళ్లకు నేను ప్రెగ్నెంట్ అయిన తర్వాత పెళ్లి చేసుకున్నాం. గర్భంతో ఇంట్లో ఉన్నప్పుడు నా సినిమాలు ఒక్కొక్కటిగా చూస్తూ ఎంజాయ్ చేశాడు. నేను అవార్డ్స్ తీసుకున్న వీడియోలు చూసి తెగ మురిసిపోయాడు' అని అమలాపాల్ చెప్పుకొచ్చింది. తెలుగులో ఇద్దరమ్మాయిలతో, నాయక్ తదితర సినిమాలు చేసిన ఆమె తమిళంలోనూ పలు చిత్రాలు నటించి గుర్తింపు పొందారు. గతంలో అమలా డైరక్టర్ ఏఎల్ విజయ్‌ని 2014లో పెళ్లి చేసుకుంది. పలు కారణాల మూడేళ్లకే 2017లో విడిపోయారు. కొంతగ్యాప్ తర్వాత 2023లో బిజినెస్ మ్యాన్ జగత్ దేశాయ్‌ని అమలాపాల్ రెండో పెళ్లి చేసుకుంది. ఇటీవల ఈ దంపతులకు ఓ కొడుకు పుట్టాడు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492